# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
7-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:20

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## 'కమలంలో ఆగని కలహం

ఆ ముగ్గురు నేతలు టార్గెట్‌గా ఈటల బాణాలు

- మల్కాజ్ గిరి పరిధిలో అంతా తానేనంటూ సంకేతాలు
- గతంలో తనను హుజురాబాద్ వెళ్లొద్దన్నందుకు ప్రతీకారం?
- రాజేందర్ ప్రధాన టార్గెట్ బండి సంజయేనన్న చర్చ
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని సైతం సైడ్ లైన్ చేసేలా వ్యాఖ్యలు

బీజేపీలో కరీంనగర్ కొట్లాట హాట్ టాపిక్‌గా మారింది. వన్స్ మోర్ అంటూ ఎంపీ ఈటల రాజేందర్ బ్లాస్టింగ్ కామెంట్స్ చేసి చర్చకు తెరదీశారు. కాస్త గ్యాప్ ఇచ్చినట్లు ఇచ్చి.. మీడియా ముందుకొచ్చిన ఈటల.. బండి సంజయ్ పేరు తీయకుండానే ఆయనను టార్గెట్ చేసినట్లు మాట్లాడారు. దీంతో హుజురాబాద్ కేంద్రంగా ఆ ఇద్దరి ఫైట్ నడుస్తూనే ఉంటుందా? ఈటల లేటెస్ట్ కామెంట్స్‌ను ఎలా అర్థం చేసుకోవచ్చు? బీఆర్ఎస్‌లోకి పోను అంటూనే..సొంత పార్టీ నేతలను టార్గెట్ చేస్తున్నారా? అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.





**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

అంతర్గత పోరు. ఆధిపత్య పోకడలు. నేతలు రచ్చకెక్కడం. ఇదంతా కాంగ్రెస్‌లో కామన్ అనే టాక్ ఉండేది. కానీ క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే బీజేపీలో కూడా నేతలు..సంచలన స్టేట్‌మెంట్లకు, వివాదాస్పద కామెంట్లకు కేరాఫ్‌గా మారుతున్నారు. పార్టీలో నేతలు చేసే కామెంట్లు అంతర్గత చర్చకు దారి తీయడమే కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో కూడా హాట్‌టాపిక్‌గా మారుతున్నాయి. కరీంనగర్‌లో ఈటల రాజేందర్ వర్సెస్ బండి సంజయ్ కోల్డ్‌వార్ రెగ్యులర్ ఎపిసోడ్ అయిపోయింది. స్థానిక ఎన్నికల సందర్భంగా రచ్చకెక్కి ఆ తర్వాత సైలెంట్ అయి..ఎన్నికల తర్వాత మరోసారి రచ్చ చేసి కమలం గూటిలో కాకరేపుతున్నారు ఆ ఇద్దరు నేతలు. ఇప్పుడు ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు ఇంట్రెస్టింగ్ డిస్కషన్‌గా మారాయి. ఈ మధ్య పార్టీలోని అంతర్గత అంశాలపై ఓ కేంద్ర మంత్రి సొంత పార్టీపై, మరో ఎంపీపై

- మిగతా 2వ పేజీలో



## బాసర జ్ఞానసరస్వతి ఆలయ విస్తరణ

- 225 కోట్లతో అధునాతనంగా పునర్నిర్మాణం
- ఆధునీకరణ పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన
- ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ
- మనవడికి అక్షరాభ్యాసం చేయించిన సిఎం

**నిర్మల్,(క్రైమ్ మిర్రర్):** నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం.. మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. తర్వాత ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. రూ.225 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని పునరభివృద్ధి చేసేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ రీడెవలప్‌మెంట్ నమూనాలోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం

- మిగతా 3వ పేజీలో

## నామినేటెడ్ పదవులు ఎప్పుడు?!

2లో

మూడేళ్లుగా ఎదురుచూపులు

- రాష్ట్రంలో పదుల సంఖ్యలో కార్పొరేషన్లు, 300కు పైగా డైరెక్టర్ పోస్టులు ఖాళీ
- ఆశగా ఎదురు చూస్తున్న ఆశావహులు





## అమరావతికి బీఆర్ఎస్ మద్దతు..!

- తెర వెనుక భారీ వ్యూహం
- సెటిలర్స్ ఓట్ల కోసమే

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** గులాబీ పార్టీ.. ఆంధ్రను వ్యతిరేకించే పార్టీగా ముద్ర పడింది. ప్రధానంగా చంద్రబాబు అంటే కెసిఆర్ కు పడదు. దశాబ్దాలుగా వారి మధ్య వైరం కొనసాగుతూ వస్తోంది. కానీ తాజాగా అమరావతికి చట్టబద్ధత బిల్లును సమర్థించింది కేసీఆర్ పార్టీ.

- మిగతా 2వ పేజీలో





## త్రిశూల్ వ్యూహం!?

- గ్రేటర్ కార్పొరేషన్ లకు విడివిడిగా ఎన్నికలు
- ఒకచోట ఫలితం మరోచోట ప్రభావితం చేయాలన్నది వ్యూహం
- బల్దియా పై రేవంత్ స్పెషల్ గురి

- మిగతా 3వ పేజీలో


## నవంబర్ నాటికి మూలపేట పోర్టు పూర్తి

- రూ.4,360 కోట్లతో పోర్టు నిర్మాణం చేపట్టాం
- గత ప్రభుత్వంలో 20శాతం పనులు మాత్రమే చేశారు
- ప్రస్తుతం 70.54 శాతం పనులు పూర్తయ్యాయి
- పోర్టు పనులను పరిశీలించిన మంత్రులు జనార్థన్, అచ్చన్న

## మధురై కోర్టు సంచలన తీర్పు

3లో

- తమిళనాడులో తండ్రీకొడుకుల లాకప్‌డెత్ కేసు
- 9మంది పోలీసులకు మధురై కోర్టు ఉరిశిక్ష ఖరారు



## హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి

- ఇరాన్‌పై తీవ్రపదజాలంతో విమర్శలు
- లేదంటే సర్వనాశనం చేస్తాని ట్రంప్ వార్నింగ్
- లెక్కచేయకుండా ప్రతిదాడులకు దిగుతోన్న ఇరాన్

## గల్లా జయదేవ్‌కు రాజ్యసభ

- చంద్రబాబు కీలక నిర్ణయం
- రెండుసార్లు గుంటూరు ఎంపీగా..
- 2024 ఎన్నికల ముందు క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై..
- అయినా సరే టిడిపిలోనే..



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో రాజకీయ దురదృష్టుడు అంటే ఇట్టే గుర్తుకు వస్తారు గల్లా జయదేవ్. స్వతహాగా పారిశ్రామిక

- మిగతా 2వ పేజీలో




# నామినేటెడ్ పదవులు ఎప్పుడు?!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో జరుగుతున్న జాప్యం నేతల్లో అసహనం పెంచుతోంది. వెంటనే పోస్టులు భర్తీ చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కీలకమైన పోస్టులను భర్తీ చేశారు. కానీ ఇంకా చాలా వరకు పెండింగ్లో ఉన్నాయి. అందులో కీలకమైన రాష్ట్ర స్థాయి పదవులు కూడా ఉన్నాయి. అదిగో ఇదిగో అంటూ కాలయాపన జరిగింది. దీంతో నేతల్లో అసహనం పెరుగుతోంది. మరోవైపు ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత మాత్రమే నామినేటెడ్ పోస్టులు ప్రకటన ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది.. అయితే అంతకంటే ముందే భర్తీ చేస్తారన్న అంచనాలు కూడా ఉన్నాయి.

**అధికారంలో వచ్చిన వెంటనే..**

2023 డిసెంబర్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. వెనువెంటనే కార్పొరేషన్ల చైర్మన్ లతోపాటు కొన్నింటి డైరెక్టర్లను నియమించారు. అయితే అటు తర్వాత ఈ ప్రక్రియ నిలిచిపోయింది. అధికారంలోకి వచ్చి మూడేళ్లు సమీపిస్తోంది. కానీ ఇంతవరకు పూర్తిస్థాయిలో నామినేటెడ్ పదవులను భర్తీ చేయలేదు. పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి కూడా పెరుగుతుంది. ఎన్నికల్లో విజయానికి కృషి చేసిన వారికి గుర్తింపుగా పదవులు ఇవ్వాలన్న డిమాండ్ పెరుగుతోంది. మొన్న ఆ మధ్యన సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మధ్య చర్చలు జరిగాయి కానీ కొలిక్కి రాలేదు. అయితే మొన్న ఆ మధ్యన ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, మహేష్ కుమార్ గౌడ్, పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ వీటిపైనే సమీక్షించారు. త్వరలోనే నామినేటెడ్ పోస్టులు అని సంకేతాలు ఇచ్చారు. కానీ ఇది జరిగి రెండు నెలలు సమీపిస్తున్న ఇంతవరకు కదలిక లేదు.

**ఎదురుచూపులు..**

తెలంగాణ వ్యాప్తంగా పదుల సంఖ్యలో కార్పొరేషన్ లతో పాటు 300 వరకు డైరెక్టర్ల పోస్టులు భర్తీ చేయడానికి అవకాశం ఉంది. మరోవైపు ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మార్కెట్ కమిటీ చైర్మన్ ల తో పాటు కార్యవర్గాలను భర్తీ చేశారు. అయితే వాటికి సంబంధించిన రెండేళ్ల గడువు ముగిసింది. ప్రధానంగా మహిళా కమిషన్ చైర్ పర్సన్ పదవి ఖాళీగా ఉంది. దానికోసం విపరీతమైన పోటీ ఉంది. కానీ భర్తీ చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

# నవంబర్ నాటికి మూలపేట పోర్టు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకాకుళం,ఏప్రిల్: శ్రీకాకుళం జిల్లా వాసుల చిరకాల ఆకాంక్ష మూలపేట పోర్టు అని మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు అన్నారు. రూ.4,360 కోట్లతో పోర్టు నిర్మాణం చేపట్టామని.. 1,524 ఎకరాల్లో 4 బెర్త్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. మూలపేట పోర్టును ఈ నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. మూలపేట పోర్టును మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్దన్ మాట్లాడుతూ.. మూలపేట పోర్టును పరిశీలించామని.. ప్రాజెక్ట్ నిర్మాణంపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. గత ప్రభుత్వంలో 20 శాతం పనులు మాత్రమే చేశారని.. ప్రస్తుతం 70.54 శాతం పనులు పూర్తయినట్లు మంత్రి తెలిపారు. 20 నెలల్లోనే 49.63 శాతం ప్రాజెక్ట్ పనులు పూర్తి అయినట్లు వెల్లడించారు. కరపత్రిక అడ్డం పెట్టుకుని విష ప్రచారం చేస్తున్నారంటూ వైసీపీపై విరుచుకుపడ్డారు. పోర్టు కోసం కావల్సిన ఉప్పు భూముల విషయంలో వైసీపీ చిత్తశుద్ధితో పని చేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఉప్పు భూముల కోసం కేంద్రంతో సంప్రదింపులు చేశామని.. 385 ఎకరాల ఉప్పు భూములను లీజ్పై కేంద్ర కేటాయించిందని వివరించారు. వైసీపీ నేతలు 20 నెలల తరువాత రాజకీయం చేస్తున్నారని.. ఈ 20 నెలలు నిద్ర పోయారా అంటూ మంత్రి ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసమే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్ర ప్రజలు అందుకే బుద్ధి చెప్పారన్నారు. రాజధాని అని చెప్పినా ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మలేదని తెలిపారు. ప్రజా సమస్యలపై మాట్లాడుదాం రండి అంటూ జగన్, వైసీపీ నేతలకు మంత్రి ఛాలెంజ్ విసిరారు. గతంలో అమరావతికి ఓకే అన్న జగన్.. మోసం చేసి తరువాత మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. జగన్ అభివృద్ధి చేసే నాయకుడు కాదని.. విధ్వంసం సృష్టించే నాయకుడంటూ వ్యాఖ్యలు చేశారు. అందుకే 11సీట్లకి పరిమిత మయ్యారన్నారు. దేశంలో ప్రైవేట్ ఎయిర్పోర్ట్లలో బోగాపురం నంబర్ 2గా నిలవనుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మూలపేట పోర్టు పనులు 20 శాతం నుంచి 76 శాతం పూర్తి చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

## ఆనాటి నేతలు...నేటి మోడీతో మరింత బలోపేతం

## 47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్

అమరావతి: బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్పేయి, ఎల్కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# అమరావతికి బీఆర్ఎస్ మద్దతు..!

భారత్ రాష్ట్ర సమితి రాజ్యసభలో సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో దీనిపైనే ఆసక్తికర చర్చ నడుస్తోంది. ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి.. పొరుగు రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం బిఆర్ఎస్ గళం ఎత్తడం వెనుక లోతైన రాజకీయ వ్యూహం ఉందని అర్థమవుతోంది..

**రాజ్యసభలో బిల్లుకు మద్దతు..**

ఇటీవల కేంద్రం అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టింది. లోక్ సభలో కెసిఆర్ పార్టీకి కనీసం ప్రాతినిధ్యం లేదు. కానీ రాజ్యసభలో మాత్రం ఆ పార్టీ ఎంపీలు ఉన్నారు. ఒక్కసారిగా వారు అమరావతి బిల్లుకు మద్దతుగా మాట్లాడడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే ఇది హఠాత్తుగా తీసుకున్న నిర్ణయం మాత్రం కాదు. తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా కెసిఆర్ మార్చిన సంగతి తెలిసిందే. జాతీయ రాజకీయాల్లో రాణించాలని ఉద్దేశంతో భారత రాష్ట్ర సమితిగా దానిని విస్తరించారు. ఆ సమయంలోనే ఏపీ రాజధాని విషయంలో ఒక స్పష్టమైన వైఖరి తీసుకున్నారు. గతంలో ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్ నియమితులైన సంగతి తెలిసిందే. అప్పుడే అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తున్నట్లు కేసిఆర్ సంకేతాలు పంపారు. అయితే తర్వాత అధికారం కోల్పోవడం.. జగన్మోహన్ రెడ్డి ఏపీలో అధికారం కోల్పోవడంతో కెసిఆర్ మాత్రం చంద్రబాబుపై అదే ధోరణితో ముందుకు సాగుతున్నారు. కానీ ఇప్పుడు అమరావతికి అనుకూల నిర్ణయం తీసుకోవడం మాత్రం హాట్ టాపిక్ అవుతోంది.



**చంద్రబాబుతో శత్రుత్వం ఉన్నా..**

ఎంత కాదనుకున్నా జగన్మోహన్ రెడ్డి కెసిఆర్ కు ఆత్మీయ మిత్రుడు. శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్టు.. చంద్రబాబుకు జగన్మోహన్ రెడ్డి శత్రువు కాబట్టి ఆయనతో స్నేహం కొనసాగించారు. అయితే ఇప్పుడు అదే జగన్మోహన్ రెడ్డి అమరావతిని వ్యతిరేకిస్తున్నారు. అదే రాజ్యసభలో వైసీపీ ఎంపీలు అమరావతికి చట్టబద్ధతపై వ్యతిరేకిస్తూ వాకౌట్ చేశారు. కానీ కెసిఆర్ పార్టీకి చెందిన ఎంపీలు మాత్రం సమర్థిస్తూ గళం ఎత్తారు. అయితే దీనిపై అనేక రకాల చర్చ నడుస్తోంది. అయితే అమరావతికి గులాబీ పార్టీ మద్దతు ఇవ్వడం వెనుక కేవలం రాజకీయ ప్రయోజనాలు

**కేవలం ఆ భయంతోనే..**

ఇన్ని రోజులు తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబును బూచిగా చూపి రాజకీయాలు చేశారు కేసీఆర్. అయితే కెసిఆర్ వ్యూహాన్ని గుర్తించిన చంద్రబాబు అనూహ్యంగా తెలంగాణలో తన పార్టీని పోటీలో లేకుండా చేశారు. తెలంగాణలో రాజకీయ కార్యకలాపాలను నిలిపివేశారు. అయితే టిడిపికి నాయకులు లేరు కానీ కేడర్ ఉంది. దీంతో అక్కడ కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ అయింది. పైగా 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే చంద్రబాబు అరెస్టు జరిగింది. ఆ అరెస్టుతో తెలంగాణలో సెటిలర్స్ ఆగ్రహంతో కేసీఆర్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేశారు. ఇప్పుడు అమరావతి విషయంలోనూ వ్యతిరేకిస్తే ఆ ప్రభావం ఉంటుందని కేసీఆర్ కు తెలుసు. అందుకే అమరావతికి మద్దతుగా గులాబీ పార్టీ ఎంపీలు రాజ్యసభలో గళం ఎత్తారు.

ఉన్నాయి. ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీకగా అమరావతిని భావిస్తారు. తెలంగాణలోని రంగారెడ్డి తో పాటు గ్రేటర్ పరిధిలో ఆంధ్ర సెటిలర్స్ అధికం. అమరావతిని వ్యతిరేకించి అనవసరంగా వారిని దూరం చేసుకోవడం అవుతుంది. ఒకవేళ అమరావతికి వ్యతిరేకంగా వెళ్లిన వచ్చిన ప్రయోజనం లేదు. ఈ కారణంతోనే ఏపీ ప్రజల సెంటిమెంటును గౌరవించడం ద్వారా.. తెలంగాణలో తమ రాజకీయ పట్టును కాపాడుకోవాలనేది గులాబీ దళం వ్యూహం.

# 'కమలంలో ఆగని కలహం

ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారన్న వార్త హాట్ టాపిక్ నడుస్తోంది. ఇప్పుడు దానికి కొనసాగింపుగా ఈటల రాజేందర్ చేసిన కామెంట్స్ చర్చనీయాంశం అవుతున్నాయి. ఇటీవల మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్వయంగా ప్రెస్మీట్ పెట్టి మాట్లాడిన మాటలు.. చేసిన విమర్శలు ఇతర పార్టీల్లోని నేతలపై కన్నా సొంత పార్టీ నేతలకే ఎక్కువగా తాకాయన్న చర్చ జరుగుతోంది. 'హుజురాబాద్కు నువ్వు ఎంపీ కాదు.. ఆ నియోజకవర్గం మీ ఎంపీ పరిధిలోకి రాదు.. మీరు అక్కడికి వెళ్లొద్దంటూ పార్టీ ఆదేశించింది. దానితో నేను అక్కడికి వెళ్లడం మానేశాను. దీంతో అక్కడ మేము ఎప్పుడూ ఓడిపోని మున్సిపల్ స్థానాలను, సర్పంచ్ సీట్లను కోల్పోయాం' అంటూ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో హాట్ టాపిక్ అవుతున్నాయి.

**ఆ పోస్టర్ల వెనుక సొంత పార్టీ నేతలు?**

ఈటల రాజేందర్ పరోక్షంగా బండి సంజయ్ని ఉద్దేశించి, ఆయన నాయకత్వాన్ని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారన్నది ఓపెన్ సీక్రెట్ అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆయన అంతటితో ఆగకుండా కొంతమంది తాను పార్టీ నుంచి వెళ్లిపోతున్నానంటూ పోస్టర్లు వేయిస్తున్నారని, దీని వెనక తమ సొంత పార్టీ నేతలు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. ఇటీవల నరేంద్ర మోదీకి కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా లేఖ రాశారన్న దానిపైనా ఈటల రియాక్ట్ అయ్యారు. మోదీకి లేఖ రాస్తే తప్పేముంది? మా నాయకుడు నరేంద్ర మోదీ..సమస్యలు ఉంటే ఆయనకు చెప్పుకోవడంలో తప్పేం లేదన్నట్లుగా సమర్థించుకుంటూ వచ్చారు. ఇప్పటికే రాష్ట్ర పార్టీలో సీఎస్ఆర్ ఫండ్స్ను కిషన్రెడ్డి, బండి సంజయ్ మాత్రమే వాడుకుంటున్నారని, మిగతా నేతలకు సీఎస్ఆర్ ఫండ్స్ రావడం లేదంటూ ఆగ్రహంగా ఉన్నారట నేతలు. అయితే సీఎస్ఆర్ ఫండ్స్తో పాటు పార్టీలో జరుగుతున్న అంతర్గత విభేదాలపై కూడా లేఖ రాశారన్న వార్తలను ఈటల చేసిన వ్యాఖ్యలు నిర్ధారిస్తున్నాయి. ఈటల పరోక్షంగా పార్టీ నేతలకు హెచ్చరికలు చేసినట్లుగా పార్టీ ఆఫీస్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీతోపాటు జరిగే సీఎంసీ, ఎంఎంసీ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఈటల హుజురాబాద్ ప్రస్తావన తెచ్చినట్లు టాక్ నడుస్తోంది. తనను హుజురాబాద్ వెళ్లొద్దన్నారు..వెళ్లకుండా ఉన్నానని, అందుకే ఇప్పుడు మల్కాజ్గిరి కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్ అభ్యర్థులను ఎంపిక చేసే బాధ్యత తనదేనని ఈటల ప్రకటించుకున్నట్లుగా చర్చించుకుంటున్నారు. గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తానని, బలమైన అభ్యర్థులు లేని చోట ఇతర పార్టీల నాయకులను తీసుకొని టికెట్లు ఇస్తానంటూ ఆయన చేసిన కామెంట్స్ పార్టీలో హాట్ టాపిక్గా మారాయట.

**గ్రేటర్లో ఆ ముగ్గురికి చెక్ పెట్టేందుకే?**

మూడు కార్పొరేషన్ల పరిధిలో ఉన్న ఎంపీలమైన రఘునందన్రావు, కొండా విశ్వేశ్వర్రెడ్డి, తాను ముగ్గురం కలిసి మూడు కార్పొరేషన్ పరిధిలోని అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నామంటూ ఈటల ప్రకటించారు. కానీ, పార్టీ సీనియర్లైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కూడా ఈ మూడు కార్పొరేషన్ల పరిధిలో పట్టున్న నాయకులు. దీంతో వారిని విస్మరించడం ఏంటనే చర్చ సాగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న రామచంద్రరావుది కూడా మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం కావడం, ఆయనను కూడా పరిగణలోకి తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. బండి సంజయ్కి కూడా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఫాలోవర్స్ ఎక్కువనే ఉన్నారు. వీరి ముగ్గురికి గ్రేటర్లో చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే ఈటల ఈ తరహా వ్యాఖ్యలు చేశారని రాష్ట్ర ఆఫీస్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. బీజేపీ జాతీయ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో? మల్కాజ్గిరి కార్పొరేషన్ ఎన్నికల్లో ఈటలకు పూర్తి స్వేచ్ఛను ఇస్తుందో లేదో చూడాలి.

'కమలం లో ఆగని కలహం' అని పెట్టండి

## హోర్ముజ్ జలసంధిని

# వెంటనే తెరవండి

వాషింగ్టన్,ఏప్రిల్6(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్పై బూతులతో రెచ్చిపోయారు. తాను ఎంతగా హెచ్చరించినా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ తెరవకపోవడంతో ట్రంప్ తీవ్ర ఆవేశానికి లోనయ్యారు. ఈ సందర్భంగా తన సోషల్ మీడియా అకౌంట్ ట్రూత్ వేదికగా ఇరాన్కు గట్టి వార్నింగ్ ఇచ్చారు. హోర్ముజ్ జలసంధిని తెరవకుంటే ఇరాన్పై భీకర దాడులు తప్పవని హెచ్చరించారు.మంగళవారం పవర్ ప్లాంట్ డే. బ్రిడ్జి డే. అన్నీ కలిపి ఇరాన్లోనే జరుగుతాయి. దీనికేదీ సాటిరాదు. హోర్ముజ్ జలసంధిని తెరవండి. లేకుంటే ఇరాన్లో కాదు. నరకంలో ఉన్నట్లే. చూస్తూ ఉండండి. అల్లాను ప్రార్థించండి అంటూ ట్రంప్ పేర్కొన్నాడు. అంతేకాదు.. ఇందుకోసం రాయలేని రీతిలో బూతు పదాల్ని వాడాడు. హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాల్సిందే అని ఇరాన్కు ఇప్పటికే ట్రంప్ హెచ్చరిక జారీ చేసిన సంగతి తెలిసిందే. తాను చెప్పినట్లు చేయకపోతే ఇరాన్లోని బ్రిడ్జిలు, పవర్ ప్లాంట్లపై దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. తీవ్రంగా గాయపడిన తమ ఎఫ్-15 యుద్ధ విమాన సిబ్బందిని ఇరాన్లోని పర్వత ప్రాంతాల నుంచి రక్షించామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. పగటిపూటే.. దాదాపు ఏడు గంటలపాటు శ్రమించి ఈ రెస్క్యూ ఆపరేషన్ చేశామన్నారు. పౌరులకు, విమానాలకు ఎక్కువ ప్రమాదం ఉండే ఇలాంటి ఆపరేషన్ చాలా అరుదని చెప్పారు. అయితే, ట్రంప్ హెచ్చరికను ఇరాన్ తేలికగా తీసుకుంది. మరోవైపు ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తున్నాయి. ఇరాన్ కూడా కువైట్, బహ్రెయిన్లోని చమురు కేంద్రాలపై దాడులు చేస్తోంది. అలాగే, తమ దేశంలోని పౌర కేంద్రాలపై దాడులు చేస్తే తాము కూడా మరింత బలంగా దాడి చేస్తామని ఇరాన్న ఇప్పటికే హెచ్చరించింది. ఇంకోవైపు ఇజ్రాయెల్ దళాలు లెబనాన్ రాజధాని అయిన బీరుట్పై దాడులు చేస్తున్నాయి. అలాగే, ఆదివారం అమెరికాకు చెందిన యుద్ధ విమానాల్ని కూల్చివేశామని ఇరాన్ తెలిపింది.

# గల్లా జయదేవ్కు రాజ్యసభ

కుటుంబంలోంచి వచ్చిన జయదేవ్ రెండుసార్లు గుంటూరు పార్లమెంట్ సభ్యుడిగా గెలిచారు. మూడోసారి బరిలో దిగి గెలిస్తే తప్పకుండా కేంద్రమంత్రి అయ్యుండేవారు. కానీ 2024 ఎన్నికల ముంగిట అనూహ్యంగా క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు. అరుదైన అవకాశాన్ని కోల్పోయారు. ఆయన స్థానంలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన మరో పారిశ్రామికవేత్త పెమ్మసాని చంద్రశేఖర్ ఏకంగా గెలిచారు. కేంద్రమంత్రి అయ్యారు. అప్పటినుంచి గల్లా జయదేవ్ పై అందరూ సానుభూతి చూపిస్తున్నారు. అయితే ఇప్పుడు గల్లా జయదేవ్ సేవలను ఉపయోగించుకోవాలని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది.

**సరిగ్గా అంచనా వేయలేక..**

ఏపీ రాజకీయాలను సరిగ్గా అంచనా వేయలేకపోయారు గల్లా జయదేవ్. టిడిపి కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన భావించలేదు. కేంద్రంలో టిడిపి కీలక భాగస్వామి అవుతుందని అంచనా వేయలేక పోయారు. అందుకే ఈ ఎన్నికల ముందు అనూహ్యంగా క్రియాశీలక రాజకీయాలకు దూరం అయ్యారు. అయితే ఆ అదృష్టం దక్కించుకున్నారు పెమ్మసాని చంద్రశేఖర్. కానీ ఇప్పుడు గల్లా జయదేవ్ కు కీలక పదవి కట్టబెట్టాలని చంద్రబాబు భావిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. రాజ్యసభకు పంపించి ఆయన సేవలను వినియోగించుకోవాలని చూస్తున్నారట. స్వతహాగా రాజ్యసభ పదవి అనేది పారిశ్రామిక వర్గాలకు ఇస్తుంటారు. దానిని జయదేవ్ కు సర్దుబాటు చేస్తారని తెలుస్తోంది.

**సుదీర్ఘ నేపథ్యం..**

గల్లా కుటుంబానికి ఉమ్మడి రాష్ట్రంలోనే మంచి పేరు ఉంది. గల్లా రామచంద్ర నాయుడు పారిశ్రామిక వేత్తగా రాణించారు. అయితే 2003లో రాజశేఖర్ రెడ్డి పిలుపుతో కాంగ్రెస్ పార్టీలో చేరారు గల్లా జయదేవ్ తల్లి, రామచంద్ర నాయుడు భార్య అరుణ కుమారి. 2004, 2009 ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో చేరారు. అటు తరువాత రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లో సైతం కొనసాగారు. రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పింది గల్లా ఫ్యామిలీ. తల్లి అరుణ కుమారి తో కలిసి జై దేవ్ టిడిపిలో చేరారు. గుంటూరు పార్లమెంట్ స్థానం అభ్యర్థిగా జయదేవ్, చంద్రగిరి నుంచి అరుణకుమారి టిడిపి అభ్యర్థులుగా పోటీ చేశారు. కానీ అరుణకుమారి ఓడిపోయారు. జయదేవ్ గెలిచారు. అనంతరం అరుణకుమారి క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు. 2019లో రెండోసారి జయదేవ్ గుంటూరు నుంచి పోటీ చేసి గెలిచారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ కంపెనీల పరంగా ఇబ్బందులు ఎదురయ్యాయి. అటు కేంద్రం సైతం జయదేవ్ విషయంలో కఠినంగా వ్యవహరించడంతో 2024 ఎన్నికలకు ముందు క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు జయదేవ్.

**ఇప్పుడు యాక్టివ్ గానే..**

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ కార్యకలాపాల్లో ఎక్కువగా కనిపిస్తున్నారు జయదేవ్. ఢిల్లీలో పార్టీ ఎంపీలతో తరచూ కనిపిస్తుంటారు. చంద్రబాబుతో పాటు లోకేష్ వెంట కూడా ఉంటారు. ఈ క్రమంలో గల్లా జయదేవ్ కు రాజ్యసభ పదవి ఇవ్వనున్నట్లు ప్రచారం నడుస్తోంది. జూన్లో ఓ నలుగురు రాజ్యసభ సభ్యులు ఏపీ నుంచి పదవి విరమణ వద్దనున్నారు. ఆ నాలుగు రాజ్యసభ స్థానాలు కూటమికి దక్కనున్నాయి. తెలుగుదేశం పార్టీ రెండు, జనసేన తో పాటు బిజెపికి ఒక్కో స్థానం కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. టిడిపి తరఫున రాజ్యసభకు గల్లా జయదేవ్ వెళ్లడం ఖాయమన్న టాక్ నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో??

# ఎస్ ఆర్ అండ్ బి ఎన్ ఆర్ కళాశాల విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల రసాయన శాస్త్ర విభాగపు విద్యార్థులు సోమవారం నాడు బారుగూడెం లో ఉన్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్లాంట్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను క్షేత్రస్థాయి పర్యటన చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తె లిపారు. బీఎస్సీ ఎంఎస్సీ రసాయన శాస్త్ర విద్యార్థులు అధ్యాపకులతో కలిసి ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రక్రియను వివిధ విభాగాలలో జరిపే అంశాలను పరిశ్రమ నిర్వాహకులు వివరించారని తెలిపారు . ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి జి. వీరన్న, పి రామచంద్రరావు డాక్టర్ మౌలానా కరీం డాక్టర్ ఎస్ ఉదయలక్ష్మి ఆర్ సుజిత్ రెడ్డి డాక్టర్ సిహెచ్ సుధాకర్ సలీం పాషా విద్యార్థులు పాల్గొన్నారని వెల్లడించారు.




# మధురై కోర్టు సంచలన తీర్పు

తండ్రీ కుమారుల లాకప్ డెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తొమ్మిది మంది తమిళనాడు పోలీసులకు మరణశిక్ష విధించింది. 2020 జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన సమయానికి మించి మొబైల్ షాప్ నడిపారన్న ఆరోపణలతో యజమాని జయరాజ్, ఆయన కుమారుడు బెనిక్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కస్టడీలో ఉన్న వారిని తీవ్రంగా హింసించడంతో ఇద్దరూ చనిపోయారు. ఈ ఘటనకు పాల్పడిన తొమ్మిది మంది పోలీసులపై ఉన్నతాధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. కొవిడ్ కారణంగా 2020లో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. అదే ఏడాది జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన దానికంటే ఎక్కువ సేపు మొబైల్ షాప్ తెరిచి ఉంచినందుకు స్థానిక వ్యాపారి జయరాజ్, అతడి కుమారుడు బెనిక్స్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరినీ సత్తాన్‌కులం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి.. ఆ తర్వాత జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. జూన్ 23న కొన్ని గంటల వ్యవధిలో ఇద్దరూ మరణించారు. పోలీసులు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టి హింసించడం వల్లే వారు చనిపోయారని కుటుంబసభ్యులు ఆరోపించారు. దీంతో ఆ సమయంలో డ్యూటీలో పోలీసులను సీబీఐ అధికారులు అరెస్టు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో తండ్రీ కుమారులపై పోలీసులు మోపిన అభియోగాలు కూడా అబద్ధమని తేలింది. ఈ కేసులో ఒక మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం కీలకంగా మారింది. తండ్రీకొడుకులపై రాత్రంతా దాడి జరిగిందని.. స్టేషన్‌లోని బల్లలు, లాఠీలపై రక్తపు మరకలు ఉన్నాయని ఆమె వెల్లడించింది. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు సీసీటీవీ రికార్డింగ్‌లు ప్రతిరోజూ ఆటోమేటిక్‌గా డిలీట్ అయ్యేలా పోలీసులు సెట్ చేసినట్లు అధికారులు గుర్తించారు. పోలీసులు పెట్టిన హింస వల్లే తండ్రీకుమారులు మరణించినట్లు ధ్రువీకరించారు. నాటి నుంచి ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది.

# హఫీజ్ పేట్ డివిజన్‌లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్ పేట్ బీ.ఎల్. వై.హోమ్స్ వద్ద బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాని నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు ప్రజలకు సేవగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, శేర్లింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ పాల్గొని జండా ఆవిష్కరణ మరియు హఫీజ్ పేట్ చెరువు వద్ద, మాధవ్ నగర్ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ సభ్యత్వం కలిగిన పార్టీ సిద్ధాంతాలు మరియు పార్టీ ప్రధాన లక్ష్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగుల గౌడ్, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, మనోహర్, శ్రీశైలం కురుమ, డివిజన్ అధ్యక్షులు జితేందర్, సీనియర్ నాయకులు రవి గౌడ్, వరప్రసాద్, శ్రీధర్ రావు, శ్రీనివాస్ యాదవ్, పవన్, సలీం, పద్మ, జగన్ గౌడ్, మనోజ్ యాదవ్, విజేందర్, సుబ్బారావు, కుమార్, రమేష్, రామారావు, నరసింహ, శివ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అన్నదాన కార్యక్రమం ..

శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :యువజన భక్తమండలి కమిటీ ఖాజాగూడ విలేజ్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షులు ఎం రాజేష్ గ్రామ పెద్దలు బి ఈశ్వరయ్య, కే రాజు, ఎం సుధాకర్, డి అరుణ్, ఆర్ నరేష్, ఎన్ నరేష్, డి వినోద్, డి బాలకృష్ణ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకల ను నిర్వహించారు. అనంతరం.అన్నదాన కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించారు.



# బాసర జ్ఞానసరస్వతి ఆలయ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేసింది. దక్షిణ భారతదేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభాస్యాలకు ఆలవాలమైన క్షేత్రం పునఃనిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్టతమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం.. కోనేరు.. ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు.. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారని ప్రశస్తి. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్టించారనేది స్థల పురాణం.. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది. జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు.. గర్భాలయం, అర్ధ మండపం, రాజగోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు.. వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు. 6 వేల మంది భక్తులకు అన్ని వసతులతో 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్స్‌లు, 200 మంది ఏకకాలంలో కూర్చొని ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల వైశాల్యంతో వంటశాల, భోజన శాలలు, ప్రసాద పంపిణీ కేంద్రం, ఈశాన్య దిక్కున కోనేరు తూర్పు దిక్కున ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా అద్భుతమైన తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో రోడ్ల అభివృద్ధి, దేవాలయం నుంచి ఆవతలి వైపు వెళ్లేందుకు అండర్ పాస్, ఆవతలి వైపున సోలార్ రూఫ్‌టాప్‌తో వాహనాల పార్కింగ్, దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన మొక్కలతో పుష్పవనం పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాంగణం ఆవల హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.. భవిష్యత్‌లో ఆలయం వెనుక భాగం భారీ వృక్షాలతో ఆలరారేలా మొక్కలు నాటనున్నారు.. గోదావరి నది పుష్కరాలు వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభంకానున్నాయి. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలకు బాసర గోదావరి తీరానికి చేరకుంటారు. వారికి అవసరమైన అన్ని వసతులు ప్రస్తుత మాస్టర్ఎ÷–లాన్‌లో భాగంగా చేపట్ట నున్నారు.

# త్రి-శూల్ వ్యూహాం!?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

గ్రేటర్ పరిధిలో మూడు కార్పొరేషన్లకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారా? లేకుంటే మూడు నగరాలకు వేర్వేరుగా నిర్వహిస్తారా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర చర్చ. గ్రేటర్ హైదరాబాద్ ను కొద్ది రోజుల కిందట మూడు కార్పొరేషన్లగా విభజించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఉమ్మడిగా ఒకేసారి ఎన్నికల నిర్వహణ ఉంటుందా? లేకుంటే విడిగా పెడతారా? అనే అనుమానం వ్యక్తం అవుతోంది. అయితే విడివిడిగానే ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. దీని వెనుక బలమైన రాజకీయ వ్యూహం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.

**ఆ రెండు పార్టీలకు ధీటుగా..**

గత గ్రేటర్ ఎన్నికల్లో పట్టు బిగించింది బిఆర్ఎస్. బల్దియా ఎన్నికల్లో గ్రేటర్ మున్సిపల్ పీఠాన్ని సొంతం చేసుకుంది. మరోవైపు సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అనూహ్యంగా పుంజుకుంది. అందుకే గ్రేటర్ విషయంలో ప్రత్యేకంగా దృష్టి పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రధానంగా డివిజన్లను పెంచడం ద్వారా ఏ ఒక్క రాజకీయ పార్టీకి ఏకపక్షంగా పట్టు చిక్కకుండా చేయాలన్నది సర్కార్ ఆలోచనగా తెలుస్తోంది. గ్రేటర్ పరిధిలోని బలమైన ఓటు బ్యాంకులను మొక్కలు చేయడం ద్వారా రాజకీయ శక్తిని వికేంద్రీకరించాలని చూస్తోంది. మల్కాజ్గిరి వంటి ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయిలో ఇంకా పటిష్టమైన యంత్రాంగం సిద్ధం కాలేదు. అక్కడ ఇప్పటికీ గులాబీ పార్టీతో పాటు బిజెపి బలంగా ఉన్నాయి. ఒకేసారి ఎన్నికలకు వెళ్తే ఎదురు దెబ్బ తగిలి ప్రమాదం ఉంది. అందుకే రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. తమకు అనుకూలమైన చోట ముందుగా.. ప్రతికూలత ఉన్నచోట నిదానంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**ఆంధ్ర మూలాలు ఉన్న ప్రాంతాలు..**

గ్రేటర్ పరిధిలో ఆంధ్ర సెటిలర్స్ కీలకం. కూకట్పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ వంటి చోట్ల ఆంధ్రమూలాలు ఉన్న వాటర్లు అధికంగా ఉంటారు. అక్కడ ఎప్పుడూ ఎన్నికల ఫలితాలు భిన్నంగా ఉంటాయి. ఈ ప్రాంతాల్లో గెలుపు ఏ పార్టీకైనా ప్రతిష్టాత్మకమే. అందుకే తక్షణమే ఎన్నికలకు వెళ్లకుండా.. అక్కడ ఓటర్లను ఆకట్టుకునేలా ప్రత్యేక అభివృద్ధి పథకాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. సైబరాబాద్ పరిధిలో మౌలిక వసతుల కల్పన ద్వారా వారి విశ్వాసాన్ని పొందాక ఎన్నికలు బరిలో దిగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల వ్యూహంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మూడు కార్పొరేషన్ల పరిధిలో 99 రోజుల ప్రత్యేక అభివృద్ధి కార్యాచరణను ప్రకటించారు. ఈ మూడు నెలల గడువులోనే వీలైనంత త్వరగా అభివృద్ధి పనులను పట్టాలెక్కించాలని చూస్తున్నారు.

**భారీ ఎత్తుగడ..**

మూడు కార్పొరేషన్ల కు వేర్వేరు సమయాల్లో ఎన్నికలు జరపడం ద్వారా.. ఒక ప్రాంతంలో వచ్చిన ఫలితం లేదా ప్రభావాన్ని మరో ప్రాంతంలో తమకు అనుకూలంగా మార్చుకోవాలన్నది కాంగ్రెస్ ఎత్తుగడగా తెలుస్తోంది. ప్రతిపక్షాల ఏకాగ్రతను దెబ్బతీయటమే టార్గెట్ గా ఈ వ్యూహం అమలు చేయబోతున్నారు. అధికార యంత్రాంగాన్ని ఒకే చోట కేంద్రీకరించి గెలుపు అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి దోహదపడుతుం దని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సీఎం రేవంత్ రెడ్డి త్రిశూల వ్యూహంతో మూడు మేయర్ పీఠాలను దక్కించుకోవాలని చూస్తున్నారు. మరి అందులో ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.



# ఉదయసముద్రం నుండి మునుగోడుకు నీరు అందించాలి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందుల సత్యం**

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడుకు నీరు అందించలేని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయాలని మండల కేంద్రంలోనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం డిమాండ్ చేశారు.ఎలక్షన్ల సమయంలో ఉదయ సముద్రం ప్రాజెక్ట్ నుండి మునుగోడు మండలానికి కాలువ పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తానని స్వంత డబ్బులతోనే చేస్తానని హామీ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి ఇప్పటివరకు ఆ పనులు పూర్తి చేయకపోవడం దురదృష్టకరం అన్నారు.శివన్నగూడెం ప్రాజెక్ట్ నుండి మునుగోడుకు నీళ్ల అందించలేని రాజ గోపాల్ రెడ్డి రాజీనామా చేయాలన్నారు.పగిళ్ల సతీష్,మదన బోయిన పరమేష్ యాదవ్,నన్నూరి భూపతి రెడ్డి,పొలగొని సైదులు గౌడ్,గజ్జల బాలరాజ్, జంగిలి సాంబయ్య,,మారగోని అంజయ్య,జిట్టగొని మల్లేష్,నల్లగొండ అంజి,గుర్రాల సురేష్,లోకేష్, కరుణాకర్, సురేష్,రాంబాబు, యాదగిరి, నరసింహ,ప్రవీణ్,వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.



# చూసే కళ్లు వంద.. చేసే చేయి ఒక్కటి!

జీవితం ఒక నిరంతర ప్రయాణం. ఈ పరుగులో మనం ఎందరో మిత్రులను, బంధువులను, శ్రేయోభిలాషులను సంపాదించుకుంటాం. కానీ, ఎప్పుడైనా ఒక్క క్షణం ఆగి, మన గతంలోని చీకటి రోజులను తలచుకుంటే ఒక నగ్న సత్యం మనల్ని నివ్వెరపరుస్తుంది. ఆ కష్టకాలంలో, ఆ నిస్సహాయ స్థితిలో, గుండె బరువెక్కి కళ్లు వర్షిస్తున్న వేళ మన చుట్టూ ఉన్న ఆ వందల మంది ఏమయ్యారు? మేమంతా ఉన్నాం అని భుజం తట్టిన వారెందరు? అఖండమైన జనం మధ్య కూడా అపరిమితమైన ఒంటరితనాన్ని అనుభవించిన ఆ క్షణాలే మనకు నిజమైన జీవిత పాఠాలు నేర్పుతాయి. ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోవడమే మన జీవన పరిపక్వతకు తొలిమెట్టు.మనిషికి ఒక వింత అలవాటు ఉంది. ఎక్కడైనా ఒక ప్రమాదం జరిగినా, ఎవరైనా ఒక అద్భుత విజయం సాధించినా జనం గుంపులుగా చేరుతారు. కానీ ఆ గుంపులో అత్యధికులు కేవలం ప్రేక్షకులు మాత్రమే. వారు పరిస్థితిని అంచనా వేయడానికి వస్తారు, విశ్లేషణలు చేయడానికి వస్తారు, ఇంకా చెప్పాలంటే ఆ సంఘటనను ఒక తమాషా లా చూడటానికి వస్తారు.ఒకరు రోడ్డు మీద పడి ఉంటే, ఫోటోలు తీసేవారు వందమంది ఉంటారు కానీ, ఆసుపత్రికి తీసుకెళ్లే చేయి ఒక్కటైనా కనిపిస్తుందా? అయ్యో పాపం అనే సానుభూతి మాటల వెనుక, నాకేం సంబంధం లేదు అనే స్వార్థపూరిత నిశ్శబ్దం దాగి ఉంటుంది. అందుకే అంటారు, సూర్యుడు మేఘాల వెనుకకు వెళ్ళినప్పుడు ఎవరు మిగులుతారో వారే మీ నిజమైన వెలుతురు. వెలుగు ఉన్నప్పుడు నీడలా వెంటనడిచే వారు కాదు, చీకటి కమ్ముకున్నప్పుడు దీపమై దారి చూపే వారే మనవారు.ఈ ధోరణి ఈనాటిది కాదు. ద్వాపర యుగంలో ద్రౌపది వస్త్రాపహరణ ఘట్టాన్ని ఒకసారి స్మరించుకుంటే ఆ రాజసభలో భీష్మ ద్రోణుల వంటి మహామహులు, ధర్మరాజు వంటి నీతిమంతులు, వందల మంది యోధులు ఉన్నారు. కానీ ఆమె ఆక్రందన విని, ఆ అన్యాయాన్ని అడ్డుకోవడానికి ముందుకు వచ్చింది ఎవరు? కేవలం ఒక్క శక్తి శ్రీకృష్ణుడు. ఇది కేవలం పురాణ కథ మాత్రమే కాదు, మన నిత్య జీవితంలో ప్రతిరోజూ పునరావృతమయ్యే సామాజిక సత్యం. అధికారం, హోదా, పాండిత్యం ఉన్నా.. స్పందించే గుణం లేకపోతే వారంతా ఆ సభలోని మౌన మునులతో సమానమే.లోకంలో మనుషులను ప్రధానంగా మూడు వర్గాలుగా విభజించవచ్చు. తెలివైన వారు ఈ తేడాను త్వరగా గుర్తించగలరు.చేయూతనిచ్చేవారు వీరు చాలా అరుదు. మీరు పడిపోయినప్పుడు మీ స్థితిని చూసి నవ్వకుండా, నిశ్శబ్దంగా చేయి అందించి నిలబెట్టేవారు.చప్పట్లు కొట్టేవారు వీరు అవకాశవాదులు. మీరు గెలిచినప్పుడు జేజేలు పలుకుతారు, మీరు ఓడిపోయినప్పుడు మాయమైపోతారు.వస్తువులు ఏరుకునేవారు వీరు ప్రమాదకరమైన వారు. మీరు కష్టాల్లో ఉన్నప్పుడు మీకు సహాయం చేయడం పక్కన పెట్టి, మీకున్న కొద్దిపాటి ఆస్తులను లేదా అవకాశాలను ఎలా చేజిక్కించుకోవాలా అని చూస్తుంటారు.జీవిత సత్యాన్ని తెలుసుకోవడానికి ఆసుపత్రి గది కంటే మించిన ప్రయోగశాల లేదు. ఒక వ్యక్తి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరినప్పుడు, మొదటి రెండు రోజులు పలకరించే వారి తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఒక వారం గడిచేసరికి ఆ సంఖ్య సగానికి తగ్గుతుంది. నెల దాటితే కేవలం ఇద్దరో ముగ్గురో మిగులుతారు. ఆ మిగిలిన వారే మీ జీవితంలోని అసలైన సంపద. మిగిలిన వారంతా కేవలం సామాజిక మర్యాద కోసం వచ్చి వెళ్లే పర్యాటకులు మాత్రమే.నేటి డిజిటల్ యుగంలో ఈ ధోరణి మరింత వికృతంగా మారింది. ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో వందల లైకులు , వేల కామెంట్లు మనల్ని భ్రమల్లో ముంచెత్తుతాయి. ఒకరు బాధలో ఉన్నారని పోస్ట్ పెడితే స్టే స్ట్రాంగ్ అని టైప్ చేసే వేల చేతుల్లో, నిజంగా ఫోన్ చేసి నీకు ఏమైనా ఆర్థిక



సాయం కావాలా? లేదా నేను నీ దగ్గరికి రావాలా? అని అడిగే గొంతుక ఒక్కటైనా ఉంటుందా? ఇది మానవ స్వభావంలోని ఒక అనివార్యమైన లోపం. చాలా మంది సానుభూతి (ాంఎంజూఫ్ష్ట్రుం) చూపించడానికి సిద్ధంగా ఉంటారు, కానీ ఆ బాధను పంచుకునే సహానుభూతి (జుఎజూఫ్ష్ట్రుం) చూపేవారు కరువయ్యారు.అయితే, ఇతరులు మనకు సహాయం చేయకపోవడం మన బలహీనత అని భావించకూడదు. అసలు నిజాన్ని గుర్తించడమే మన అసలైన బలం. ఎందుకంటే ఈ సత్యాన్ని తెలుసుకున్న వ్యక్తి అనవసరమైన అంచనాలు పెట్టుకోడు. అందరూ సహాయం చేయరని తెలిసినప్పుడు మీ చేసే ప్రతి పని స్వయంప్రతిపత్తితో మొదలవుతుంది.ఇతరులపై ఆధారపడటం తగ్గించుకున్న రోజే మనిషికి నిజమైన స్వేచ్ఛ లభిస్తుంది.చరిత్రలో మహోన్నత శిఖరాలను అధిరోహించిన వారు ఎవరూ ఇతరుల సహాయం కోసం ఎదురుచూస్తూ కూర్చోలేదు.థామస్ ఎల్వా ఎడిసన్ వేల సార్లు విఫలమైనప్పుడు లోకం అతన్ని పిచ్చివాడు అంది. అతని ప్రయోగశాల తగలబడిపోయినప్పుడు అంతా అయిపోయింది అనుకున్నారు. కానీ అతను ఒంటరిగా, అచంచల విశ్వాసంతో చీకటిని చీల్చి వెలుగును సృష్టించాడు.డా. బి.ఆర్. అంబేద్కర్ సమాజం ఆయనను అంటరానివాడిగా దూరం పెట్టింది. పాఠశాలలో నీళ్లు తాగనివ్వలేదు, అడుగడుగునా అవమానాలే ఎదురయ్యాయి. కానీ ఆయన సమాజం మారుతుందని, ఎవరో వచ్చి తనను ఉద్ధరిస్తారని ఎదురుచూడలేదు. తన స్వయంకృషితో, జ్ఞానంతో తనకంటూ ఒక స్థానాన్ని నిర్మించుకున్నారు. ఆ చదువే నేడు మన దేశానికి దిశానిర్దేశం చేసే రాజ్యాంగమైంది.మనుషులు ఎందుకు ఇలా ప్రవర్తిస్తారనే దానికి మనస్తత్వ శాస్త్రంలో ఒక వివరణ ఉంది. దీన్ని బైస్టాండర్ ఎఫెక్ట్ (దీఎర్ఘుఅనవతీ జుటటవమ్) అంటారు. ఒక సంఘటన జరిగినప్పుడు అక్కడ ఎక్కువ మంది జనం ఉంటే, ప్రతి ఒక్కరూ మరొకరు ఎవరో ఒకరు సహాయం చేస్తారులే అని భావిస్తారు. దీనివల్ల వ్యక్తిగత బాధ్యత తగ్గిపోయి, చివరికి ఎవరూ సహాయం చేయని పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి మీ చుట్టూ జనం ఉన్నా మీరు ఒంటరిగా అనిపిస్తే, అది మీ ఒక్కరి అనుభవం కాదు.. అది మానవ పరిణామ క్రమంలోని ఒక చేదు నిజం.ఈ సత్యాన్ని జీర్ణించుకున్నప్పుడు మీలో ఒక అద్భుతమైన మార్పు వస్తుంది.మీరు ఇతరుల సర్టిఫికెట్ల కోసం, ప్రశంసల కోసం ప్రాకులాడటం మానేస్తారు.మీ లక్ష్యాలను మీరే నిర్దేశించుకుంటారు.వందల మంది పనికిరాని స్నేహితుల కంటే, ప్రాణం ఇచ్చే ఇద్దరు మిత్రులు చాలని గ్రహిస్తారు.మీ విలువైన సమయాన్ని స్వయం వికాసానికి (ావశ్రీట-నవజవశ్రీశీజూఎవత్) కేటాయిస్తారు. ఇదే విజయవంతమైన వ్యక్తుల రహస్యం.నిజాన్ని తెలుసుకోవడం అంటే లోకాన్ని అసహ్యించుకోవడం కాదు. మనుషులపై నమ్మకం కోల్పోవడం కాదు. అది కేవలం మనల్ని మనం రక్షించుకోవడం. అవతలి వ్యక్తి ముసుగును గుర్తించగలిగే విజ్ఞతను సంపాదించడం.

చివరగా ఒక మాట ఈ సత్యాన్ని చదివిన మీరు, రేపు ఎవరైనా కష్టంలో ఉన్నప్పుడు ఆ వంద మంది ప్రేక్షకుల లో ఒకరిగా ఉండకండి. ఆ చేయి అందించే ఆ ఒక్కరిగా ఉండండి. ఎందుకంటే ఆ ఒక్క అండ ఒక మనిషి జీవితాన్ని, ఆలోచనా దృక్పథాన్ని ఎంతగా మారుస్తుందో మీకు తెలుసు. ప్రపంచం ఎలా ఉన్నా, మీరు మాత్రం ఒకరి కళ్లలో వెలుగు నింపే దీపం అవ్వండి. ఆ ఒక్క నిర్ణయమే మిమ్మల్ని ఒక సాధారణ మనిషి నుండి గొప్ప మనిషి గా మారుస్తుంది. గుర్తుంచుకోండి, గుంపులో కలవడం సులభం, కానీ ఒంటరిగా నిలబడటానికే ధైర్యం కావాలి.

డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# ఖమ్మం ప్రెస్ క్లబ్‌పై విచారణ

### టీడబ్ల్యూజేఎఫ్ నేతలతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### తగు చర్యల నిమిత్తం జిల్లా సహకార అధికారికి ఆదేశాలు






**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా కొనసాగేందుకు ఆడిటింగ్ తో పాటు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ 2843) విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణలో చోటు చేసుకుంటున్న అవకతవకలపై విచారణ నిర్వహించాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కు సోమవారం ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. గత పది సంవత్సరాలుగా జరుగుతున్న ఆర్థిక వ్యవహారాలపై జర్నలిస్టుల సమక్షంలో ఆడిటింగ్ చేపట్టాలని, ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికలు నిర్వహించాలని కోరటంతో తగు చర్యల నిమిత్తం జిల్లా సహకార అధికారికి రిఫర్ చేశారు. దీనికి ముందు ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకున్న నాయకులు, ముఖద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...గత పది సంవత్సరాలుగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో కొన్ని యూనియన్లు ప్రెస్ క్లబ్ కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా ఉండకుండా జవాబుదారీతనం లేకుండా ఇష్టానుసారంగా ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన వారి వివరాలు, ఆదాయం, ఖర్చులు, వాటికి సంబంధించిన రశీదులు చూపకుండా మోసపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రెస్ క్లబ్ వార్షిక బడ్జెట్ పేరుతో విడుదల చేస్తున్న గణాంకాలలో పారదర్శకత లోపిస్తోందని అన్నారు. తప్పుడు లెక్కలతో ప్రెస్ క్లబ్ ప్రతిష్టను దిగదార్చుతున్నారని చెప్పారు. క్లబ్ కు సంబంధించిన నియమ నిబంధనలు ఏవీ ఖమ్మం ప్రెస్ క్లబ్ విషయంలో అమలు కావడం లేదని అన్నారు. 300 మందికి పైగా జర్నలిస్టులకు చెందిన ఖమ్మం ప్రెస్ క్లబ్ వ్యవహారాలపై చాలా కాలంగా కొందరు అనధికారిక పెత్తనం చేస్తూ...అవకతవకలకు పాల్పడుతున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకునేంత వరకు టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం చేస్తూనే ఉంటుందని ప్రకటించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా కొనసాగేందుకు ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, జిల్లా నాయకులు కూరాకుల గోపీ, నలుబోల మధుశ్రీ, షేక్ జానీపాష, దగ్గుబాటి మాధవరావు, గణేష్, ఫయాజ్, అర్షద్, కొరకొప్పుల రాంబాబు, గోపీ, కె. కిరణ్, యాకూబ్ పాష, పాష, యూసుప్, ఉపేందర్, ప్రసాద్, షకీల్, సతీష్, పవన్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## మూడో వార్డులో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

### వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### మూడో వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి



చౌటుప్పల్, ఏప్రిల్ 06, క్రైమ్ మిర్రర్ : ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం 3వ వార్డులో ఉచిత వైద్య శిబిరంను కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డు ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కౌన్సిలర్ చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు వార్డులో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఝాన్సీ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు,వార్డు ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విజయవంతంగా ముగిసిన ఏక్ మామిడి దర్గా ఉర్సు ఉత్సవాలు

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఏక్ మామిడి గ్రామంలోని హజ్రత్ సయ్యద్ షా సాహెబ్ హుస్సేన్ ఖాద్రి జాతర ఉరుసు మహోత్సవాలు ఘనంగా జరిగాయి.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఏక్ మామిడి గ్రామంలో ఈ నేల 4వ తేదీన దర్గా కమిటీ అధ్యక్షులు ఎస్.కె సలావుద్దీన్,మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ,సర్పంచ్ నర్మదమల్లారెడ్డిలా ఆధ్వర్యంలో ప్రారంభమైన హజ్రత్ సయ్యద్ షా సాహెబ్ హుస్సేన్ ఖాద్రి దర్గా ఉరుసు ఉత్సవాలు సోమవారం అన్నదాన కార్యక్రమంతో ముగిశాయి.ఉరుసు మహోత్సవాల్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ నాయకులు మల్లారెడ్డిలు ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రార్థనలు చేశారు.వారికీ దర్గా సేవకులు వహిద్ బాబా,కమిటీసభ్యులు శాలువ కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా ఉర్సు ఉత్సవానికి వచ్చే భక్తులు వారు కోరుకున్న కోరికలు నెరవేరుస్తాయని అన్నారు.ఈ ఉరుసు ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో కుల,మతాలకు తేడా లేకుండా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.ఉర్సు ఉత్సవాలు చూడడానికి వచ్చే భక్తులకు తమ దర్గా కమిటీ సభ్యులు ఉత్సవాలకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ ఉర్సు ఉత్సవానికి మండలంతో పాటు వివిధ గ్రామాలు,అలాగే ఇతర జిల్లాల, వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సర్వర్, సెక్రెటరీ ఎండి తహర్ పాషా, జాయింట్ సెక్రెటరీ ఎస్.కె షకిల్, క్యాషియర్ సద్దాం హుస్సేన్, జైంట్ క్యాషియర్ ఎస్.కె ఆసిఫ్, జాయింట్ క్యాషియర్ ఎస్.కె షఫీ, ఎస్కే షాబుద్దీన్, ఎండి జాకీర్ హుస్సేన్, ఎండి సాజిద్ పాషా, ఎస్కే సలీం, ఎండి యూనిస్ ఖాన్, ఎండి హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అన్నదాన కార్యక్రమం ..



శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :యువజన భక్తమండలి కమిటీ ఖాజాగూడ విలేజ్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షులు ఎం రాజేష్ గ్రామ పెద్దలు బి ఈశ్వరయ్య, కే రాజు, ఎం సుధాకర్, డి అరుణ్, ఆర్ నరేష్, ఎన్ నరేష్, డి వినోద్, డి బాలకృష్ణ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకల ను నిర్వహించారు. అనంతరం.అన్నదాన కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మం రెండవ పట్టణం కేంద్రంగా ఉన్న 55 వ డివిజన్ బ్యాంక్ కాలనీ లో 154 వ బూత్ లో బూత్ అధ్యక్షురాలు బోయనపల్లి నాగమణి - సురేష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వర రావు గారి అధ్యక్షతన రెండవ పట్టణ అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకులు మండడపు సుబ్బారావు గారు, మండెపూడి వీర నాగేశ్వర రావు గారు, జిల్లా మీడియా ఇంచార్జి నెల్లూరి బెనర్జీ గారు, జిల్లా నాయకులు పుల్లయ్య గారు, దాసరి మధు గారు, రెండవ పట్టణ ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవరావు గారు, పట్టణ ఉపాధ్యక్షులు పాశం శ్రీనివాసరెడ్డి గారు, కోశాధికారి వీరభద్రం గారు, జిల్లా పార్టీ నాయకులు గుత్తా వంశీ గారు, గంధసిరి వీరభద్రం గారు, కృష గారు, వెంకట్ గారు, మరియు 55 వ డివిజన్ బిజెపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# దళితరత్న అవార్డుతో వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు కి ఘన సత్కారం

## విద్యాభివృద్ధి సామాజిక సేవకు గుర్తింపు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రసిద్ధ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యాభివృద్ధి సమాజ సేవలో విశేష కృషి చేసి దళితుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న కోటపాటి రుక్మారావు కి ప్రతిష్టాత్మక దళితరత్న అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య సామాజిక చైతన్యం యువతలో విలువల పెంపుదల వంటి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారికి దళితరత్న అవార్డు ప్రదానం చేయడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. బాబు జగ్జీవన్ రామ్



జయంతోత్సవ కమిటీ కో కన్వీనర్ దొమ్మాటి సుదర్శన్ బాబు మాట్లాడుతూ కోటపాటి రుక్మారావు గత 15 సంవత్సరాలుగా దళితుల విద్యా అభివృద్ధి హాస్టల్ విద్యార్థుల సంక్షేమం సామాజిక అవగాహన కార్యక్రమాలు యువతకు మార్గనిర్దేశం వంటి పలు రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు గుర్తింపు పొందుతూ ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. అవార్డు స్వీకరించిన అనంతరం రుక్మారావు మాట్లాడుతూ ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను కలిగించిందని భవిష్యత్తులో కూడా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని సమ సమాజ స్థాపన కోసం నా వంతుగా కృషి చేస్తానని పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సామాజిక సేవకు అంకితం అవుతానని విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ బి శ్రీనివాస రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస రావు సూపర్నెంట్స్ అలీముద్దీన్ బాలసానిరెడ్డి ఏఎస్సిడిఓ మోహన్ కళ్యాణ్ అల్లిబిల్లి మహేందర్ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య కరెన్సీ పై బిఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ జెర్రిపోతుల పరుశు రాం పలువురు ప్రజాప్రతినిధులు సామాజిక కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు. దళితరత్న అవార్డు అందుకోవడం పట్ల వివిధ వర్గాల నుండి రుక్మారావు కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

# ఎలాంటి షరతులు లేకుండా కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

## సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**మందమర్రి టౌన్ ఏప్రిల్ 06 క్రైమ్ మిర్రర్:** కొత్త టెండర్ పిలిచి ఎలాంటి షరతులు లేకుండా కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఎస్ సి కె ఎస్ సి ఐ టి యు ఆధ్వర్యంలో నిరసన,ఆందోళనకు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ సోమవారం పిలుపునిచ్చారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల కొత్త టెండర్ విషయంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా దాదాపు 213 కుటుంబాలు ఉపాధి కొల్పోయి రోడ్డున పడ్డారని అన్నారు. సిఐటియు పిలుపు మేరకు భారీ సంఖ్యలో సెక్యూరిటీ గార్డులు హాజరైనారని తెలిపారు. మందమర్రి మార్కెట్ ఏరియాలోని అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందించి అనంతరం అక్కడ నుంచి మార్కెట్ ఏరియాలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించమనరు.ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పోరాటానికి మద్దతుగా సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీ అలాగే సిఐటియు అనుబంధ సంఘం మున్సిపల్ యూనియన్ పాల్గొని మద్దతు తెలిపారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ గా గత పన్నెండు సంవత్సరాల నుండి చేస్తున్న కార్మికులను, ఈరోజు టెండర్ రాలేదనే నేపంతో నిర్దాక్షిణ్యంగా ఉపాధికి దూరం చేసే కుట్ర జరుగుతుందనే భయాందోళనలు కార్మికుల్లో




కలుగుతుంది. టెండర్ ప్రక్రియ జరుగుతుంది రేపు, మాపు అంటు నెల రోజులు గడిచిపోవడమే ఇందుకు కారణం.సంస్థ ఆస్తులను రక్షించే సెక్యూరిటీ గార్డులకే పని రక్షణ లేకపోవడం చాలా బాధకరం. దీనిపై ఏరియా జిఎం సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్త టెండర్ పిలిచి, పాత కార్మికులందరినీ ఎలాంటి షరతులు లేకుండా వీధిలోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. లేని యెడల ఈ పోరాటాన్ని మరింత ఉధృతానికి సైతం తీసుకుపోతాము. కార్మికుల పోరాటానికి మద్దతుగా సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీ, సిఐటియు అనుబంధ సంఘాలన్నింటిని కూడా మద్దతుగా కూడగట్టడమే కాదు, ప్రజల మద్దతును కూడా కూడగట్టి పోరాటాన్ని ఉధృతం చేస్తాం. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, బెల్లంపల్లి మండల కార్యదర్శి చల్లూరి దేవదాస్, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాసర్ల రాజాలింగు అలాగే ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.



# కార్మిక పోరాటాలకు స్ఫూర్తి రణదివే

## కార్మిక వర్గంతో మమేకమైన నేత యర్రా శ్రీకాంత్

## సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కార్మిక వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాటం సాగించిన రణదివే నేటి కార్మిక ఉద్యమాలకు చిరస్మరణీయ స్ఫూర్తి అని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు అన్నారు. సోమవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన రణదివే వర్ధంతి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలాచార్యులు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత కార్మిక ఉద్యమానికి పితామహుడిగా నిలిచిన రణదివే టెక్స్‌టైల్స్, రైల్వేలు, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ రంగ సంస్థలు మరియు అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులను ఏకం చేసి వారి హక్కుల సాధనకు కృషి చేశారని కొనియాడారు. కార్మికుల త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం బలహీనపరుస్తోందని విమర్శించారు. కార్మిక చట్టాల పరిరక్షణ, హక్కుల సాధన కోసం రణదివే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ కార్మిక వర్గంతో మమేకమై పనిచేసే నాయకుడని, ఆయన స్ఫూర్తితో నూతన తరం ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, నాయకులు పెరుమాళ్లపల్లి మోహన్‌రావు, పి. రమ్య, ముదాం శ్రీనివాస్, వై. విక్రమ్, జిల్లా ఉపేందర్, ఎస్. నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, ప్రసాద్, కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు




**మందమర్రి టౌన్ ఏప్రిల్ 06 క్రైమ్ మిర్రర్:** మందమర్రి మార్కెట్ ఆంధ్ర బ్యాంక్ ఆవరణలో సోమవారం చలివేంద్రం ప్రారంభించారు.కడలి రామయ్య,మాదిరెడ్డి మాధవరావు,తాడికొండ డేవిడ్ రాజు,తమ్మిశెట్టి సుభాష్ ల జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొత్తుకు సుదర్శన్ మాట్లాడుతూ.మండు టెండల్లో వేసవి దాహాన్ని దృష్టిలో పెట్టుకొని దాతలు శ్రీనివాస్,సుకుమార్,లూథర్,విజయ్ కుమార్ లు ఈ కార్యక్రమనికి ముందుకు వచ్చారుని తమ తండ్రుల జ్ఞాపకార్థం సేవ చేయడం గొప్ప విషయంఅని అన్నారు, మందమర్రి ప్రజలు ఈ చలివేంద్రం ఉపయోగించుకోవాలని ఉదయం నుండి సాయంత్రం వరకు నిత్యం ఇక్కడ మంచినీరు పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# పీపల్ పహాడ్‌లో బడిబాట కార్యక్రమం

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుంది

## మండల విద్యాధికారి ఈ గురువారావు

**చౌటుప్పల్, ఏప్రిల్ 6, క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ గురువారావు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పీపల్ పహాడ్ గ్రామంలో ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు,ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో వాడ వాడ తిరిగి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు కాకుండా మన ఊరి ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలని గ్రామ ప్రజలను కోరారు, ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య నేర్పే అధ్యాపకులు ఉన్నారని తల్లిదండ్రులకు తెలిపారు.అలాగే ప్రభుత్వం నర్సరీ నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యను అందిస్తున్నారన్నారు.కావున గ్రామ ప్రజలు ప్రభుత్వ విద్యను వినియోగించుకోవాలని,రాబోయే రోజుల్లో మా పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలకే పంపిస్తామని సర్పంచ్ పులనగారి నాగేశ్వరి-అశ్విన్ కుమార్ గౌడ్ అన్నారు, అలాగే మండల విద్యాధికారి గురువారవు మాట్లాడుతూ..చౌటుప్పల్



మండలంలోని పీపల్ పహాడ్ విద్యలో ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ రెడ్డి, ఉప సర్పంచ్ బకనగారి శ్రవణ్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు బద్దం సుదాకర్ రెడ్డి, పిల్లి సాయి, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# పోర్టల్ అప్ దోపిడి ని అరికట్టాలి...

## సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఏ.అశోక్

**బాలానగర్, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని వై జంక్షన్ లో ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ ల ఆధ్వర్యంలో లో సీఐటీయూ పిలుపు లో భాగంగా పోర్టల్ అప్ దోపిడీ ని అరికట్టాలి సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఏ.అశోక్ అన్నారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ వంద రూపాయలకు 19రూపాయలు దోచుకోవడం బాధాకరం అని, తెలంగాణ రాష్ట్రము లో పోర్టల్ అప్ ని బంద్ చెయ్యాలని కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అప్ ను ఏర్పాటు చెయ్యాలని కార్మికులను ఆదుకోవాలని అని మాట్లాడారు. కార్మికులు ఈఎంఐ లతో కార్మికులు ట్రాన్స్పోర్ట్ వెకిల్స్ కొనుకోని డీజిల్ ధరలు పెరుగుతుంటే జీవనం సాగడం మే కష్టం లా ఉంది అంటే మరో పక్క ప్రయివేటు స్కూల్ ల ఫీజులు లక్షలలో, వైద ఖర్చులు చెప్పలేనంత ఉంటున్నాయి. ఇన్ని కష్టాలు పడుతు వాహనాలు నడుపుతుంటే పోర్టల్ వాడు మమ్మల్ని నట్టేట దోపిడీ చేస్తున్నారు. కార్మికుల పక్షాన ఎర్ర జెండా సీఐటీయూ ఉంటుందని, పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, కార్మికులు కనకయ్య, శ్రీశైలం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య



## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్

**క్రైమ్ మిర్రర్,పాలకీడు :** కెసిఆర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మీద దాడి చేయడం అంటే తెలంగాణ ఆత్మాభిమానం మీద దాడి చేయడమే అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ అన్నారు. సోమవారం పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు. ఒకపక్క రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదని రాష్ట్ర ప్రజలు గగ్గోలు పెడుతుంటే మరోపక్కనేమో కాంగ్రెస్ పార్టీ గూండాలు రేవంత్ రెడ్డి ప్రోత్బలం తోటి గజ్వేల్ లోని తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకుల అహంకారానికి నిదర్శనమని అని అన్నారు. చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ క్యాంపు కార్యాలయం మీదని దాడి చేయడం అంటే తెలంగాణ రాష్ట్ర అస్తిత్వ మీద దాడి చేయడమే అని ఆరోపించారు. పది సంవత్సరాలు కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా అప్పుడు వారి వారి పనులను చేసుకున్నారే తప్ప ఏ ఒక్కరోజు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల మీద ఎమ్మెల్యే కార్యాలయం మీద బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏ రోజు కూడా దాడి చేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కొత్త పద్ధతులు తీసుకొస్తుందని ఆరోపించారు .రానున్న రోజుల్లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ దాడులకు మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వీరబాబు ,హనుమంతు ,సిద్దు హనుమ ,మురళి తదితరులు పాల్గొన్నారు.

# కిస్మత్‌పూర్ బస్తీ దవాఖానలో 'వైద్యం' కరువు!

రెండు నెలలుగా లేని హెల్త్ ఆఫీసర్

పేద ప్రజల తీవ్ర ఇబ్బందులు

నియమించకుంటే ధర్నా చేస్తాం: మాజీ వార్డ్ నెంబర్ బీఆర్ఎస్ నేత నవీన్ కుమార్ ముదిరాజ్ హెచ్చరిక



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పరిధి కిస్మత్‌పూర్ లోని బస్తీ దవాఖానలో వైద్య సేవల తీరు అధ్వానంగా తయారైందని మాజీ వార్డ్ మెంబర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం. నవీన్ కుమార్ ముదిరాజ్ మండిపడ్డారు. గత రెండు నెలలుగా ఆసుపత్రిలో హెల్త్ ఆఫీసర్ లేకపోవడంతో సామాన్య ప్రజలు ప్రాణాపాయ స్థితిలో కూడా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక బస్తీ దవాఖానలో పని చేస్తున్న హెల్త్ ఆఫీసర్ వ్యక్తిగత కారణాలతో రెండు నెలల క్రితం సెలవుపై వెళ్లారు. అప్పటి నుండి ఇప్పటి వరకు అక్కడ ప్రత్యామ్నాయ వైద్యుడిని నియమించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని నవీన్ కుమార్ విమర్శించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారు, కూలీ పనులకు వెళ్లే వారు చిన్నపాటి అనారోగ్యం వచ్చినా ఈ దవాఖానపైనే ఆధారపడతారని, తీరా అక్కడికి వెళ్తే డాక్టర్ లేకపోవడంతో గంటల తరబడి వేచి చూసి నిరాశతో వెనుదిరుగుతున్నారని పేర్కొన్నారు. మండే ఎండల్లో వృద్ధులు, చిన్నారులు ఆసుపత్రి చుట్టూ తిరగడం దారుణమన్నారు. ప్రజా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. తక్షణమే కిస్మత్‌పూర్ దవాఖానలో హెల్త్ ఆఫీసర్‌ను నియమించి, అవసరమైన మందులు, కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా స్పందించని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీ దవాఖాన ఎదుట భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు....



## పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### 3వ వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి

**చౌటుప్పల్,ఏప్రిల్ 06, క్రైమ్ మిర్రర్ :** పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పుర 3వ వార్డ్ కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి అన్నారు.సోమవారం పురపాలక కేంద్రంలోని లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో ఆయా వార్డుల సీఎం సహానిధి లబ్ధిదారుల చెక్కులను పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా 3వ వార్డు లబ్ధిదారులు ఉదరి ఉషమ్మ అంజయ్య, పర్నె శేఖర్ రెడ్డి, ఎర్రగొని సదానందం మంజూరైన చెక్కులను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పుర ఉప చైర్మన్ గోశిక వినయ్ నేత, పూర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నర్సింహగౌడ్ లతో కలిసి 3వ వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పర్నె శివారెడ్డి, మాజీ వార్డు కౌన్సిలర్ బండమీది మల్లేష్, పుర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కళ్లెం దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్, ఎర్రగోని నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-ఫేజ్ 2 కింద ఆత్మకూరు(ఎం)లో ఉచిత ఎన్సీడీ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహణ



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఆత్మకూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- ఫేజ్ 2 కార్యక్రమంలో భాగంగా ఎన్సీడీ(బీపీ ు షుగర్)స్క్రీనింగ్ క్యాంప్‌ను అనుభవజ్ఞులైన ప్రభుత్వ డాక్టర్లచే నిర్వహించడం జరిగింది.ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బీపీ మరియు షుగర్ పరీక్షలను ఉచితంగా సుమారు 200 మంది పేషెంట్లకు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ఇలాంటి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ డాక్టర్లు మరియు సిబ్బంది:డాక్టర్ ఎస్ అమరావతి(మెడికల్ ఆఫీసర్), సిహెచ్‌ఓ రాకేష్ సింగ్,హెచ్ఎస్ ఎం అజీజ్,హెచ్ఎస్ ఎఫ్ మరియా,హెచ్ఎస్ ఎఫ్ కాలమ్మ,ఎంపీహెచ్ఎ ఎఫ్ మమత,ఆశా వర్కర్లు, తదితరులు సేవలందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, గ్రామ కార్యదర్శి అంబోజు శేఖర్, వార్డ్ మెంబర్లు లోడి శ్రీను, బూడిది శేఖర్, ఎలాగందుల సైదుల్, గడ్డం సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**మందమర్రి టౌన్ ఏప్రిల్ 06 క్రైమ్ మిర్రర్:** బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మందమర్రి పట్టణ కేంద్రంలో బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ పట్టణ కేంద్రంలో సోమవారం పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దీక్షితులు,నాయకులు రోడ్డ మోహన్,పట్టణ ప్రధాన కార్యదర్శులు రంగు శ్రీనివాస్,శనిగరపు శ్రీనివాస్ పట్టణ ఉపాధ్యక్షులు రాములు,పట్టణ కార్యదర్శి సత్యం.ఓం ప్రకాష్. జక్కుల మహేష్.ప్రవీణ్.తిరుపతి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# కిస్మత్‌పూర్ బస్తీ దవాఖానలో 'వైద్యం' కరువు!


రెండు నెలలుగా లేని హెల్త్ ఆఫీసర్

పేద ప్రజల తీవ్ర ఇబ్బందులు

నియమించకుంటే ధర్నా చేస్తాం: మాజీ వార్డ్ నెంబర్ బీఆర్ఎస్ నేత నవీన్ కుమార్ ముదిరాజ్ హెచ్చరిక







**గండిపేట్ :( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పరిధి కిస్మత్‌పూర్ లోని బస్తీ దవాఖానలో వైద్య సేవల తీరు అధ్వానంగా తయారైందని మాజీ వార్డ్ మెంబర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం. నవీన్ కుమార్ ముదిరాజ్ మండిపడ్డారు. గత రెండు నెలలుగా ఆసుపత్రిలో హెల్త్ ఆఫీసర్ లేకపోవడంతో సామాన్య ప్రజలు ప్రాణాపాయ స్థితిలో కూడా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక బస్తీ దవాఖానలో పని చేస్తున్న హెల్త్ ఆఫీసర్ వ్యక్తిగత కారణాలతో రెండు నెలల క్రితం సెలవుపై వెళ్లారు. అప్పటి నుండి ఇప్పటి వరకు అక్కడ ప్రత్యామ్నాయ వైద్యుడిని నియమించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని నవీన్ కుమార్ విమర్శించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారు, కూలీ పనులకు వెళ్లే వారు చిన్నపాటి అనారోగ్యం వచ్చినా ఈ దవాఖానపైనే ఆధారపడతారని, తీరా అక్కడికి వెళ్తే డాక్టర్ లేకపోవడంతో గంటల తరబడి వేచి చూసి నిరాశతో వెనుదిరుగుతున్నారని పేర్కొన్నారు. మండే ఎండల్లో వృద్ధులు, చిన్నారులు ఆసుపత్రి చుట్టూ తిరగడం దారుణమన్నారు. ప్రజా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. తక్షణమే కిస్మత్‌పూర్ దవాఖానలో హెల్త్ ఆఫీసర్‌ను నియమించి, అవసరమైన మందులు, కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా స్పందించని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీ దవాఖాన ఎదుట భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు....


## నూతన తహసీల్దారుకు ఘన స్వాగతం

కార్యాలయ సిబ్బంది చిరు సన్మానం



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా నూతన తహసీల్దారుగా పదవీ బాధ్యతలు చేపట్టిన లక్ష్మీరాజయ్య కు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అంజలి రెడ్డి మండల గిర్ధవార్ రామస్వామి సీనియర్ అసిస్టెంట్ రాజు జిపిఓ లు బండి శ్రీనివాస్ ఇన్నిగాల కృష్ణమూర్తి దూలం కిరణ్ అనిల్ కుమార్ లావణ్య బందెల జితేందర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు అనంతరం కార్యాలయ సిబ్బంది మరియు జిపిఓలతో సమావేశమైన తాసిల్దార్ లక్ష్మీరాజయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన జిపిఓలో సకాలంలో ప్రభుత్వానికి పంపవలసిన నివేదికలు సరైన సమయంలో కార్యాలయంలో సమర్పించవలనని విధుల పట్ల ఎలాంటి అలసత్వం వహించరాదని సూచించినారు.



## నేలకొండపల్లిలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నున్న రవికుమార్, బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎస్.కె షరీఫుద్దీన్ పార్టీ సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు జిల్లా నాయకులు మండల మన్నె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శి మల్లె పోయిన గోవిందరావు మండల ప్రచార కార్యదర్శి సూర్య పల్లి జ్ఞానరత్నం మండల నాయకులు పుట్టా సత్యనారాయణ అల్లు కృష్ణ రావు మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంక రమణ కొదమగుండ్ల స్వామి దాసు పాల్గొన్నారు తిరుమలాయపాలెం మండలంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తిరుమలాయపాలెం మండల పరిధిలో కాకరవాయి సుబ్బు లేడు బచ్చోడు పాతర్లపాడు ఆయా గ్రామాల్లో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు బిజెపి మండలం ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ జెండా ఆవిష్కరించాడు అనంతరం మాట్లాడుతూ 1980 ఏప్రిల్ నెలలో బిజెపి పార్టీ అటల్ బిహారి వాజ్ ఎల్ కె అద్వానీ లాంటి మహోన్నత వ్యక్తులు సారథ్యంలో ఏర్పడిందని ఇప్పుడు భారతదేశంలోని అతి పెద్ద పార్టీగా విస్తరించిందన్నారు. ఈ కార్యక్రమం లో గుండా గోవర్ధన్ దార మల్ల ఉపేందర్ ధర్మపురి సతీష్ దోసపాటి ఉపేందర్ భద్రం బిక్షం తదితరులు పాల్గొన్నారు,


క్రైమ్ మిర్రర్

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.

Email ID: crimemirrorts@gmail.com

9393 44 6188

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 7-4-2026


# మన్సూరాబాద్,చంద్రపురి కాలనీలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహం

## పూలమాలలు వేసిన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి

**ఎల్బీనగర్ ఏప్రిల్ 6 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ఎల్. బి నగర్, మన్సూరాబాద్ డివిజన్, చంద్రపురి కాలనీలో ఈనెల నాలుగు వ తారీకు రోజున అర్ధరాత్రి 2:30 గంటలకు పోలీసు వారి సహకారంతో జిహెచ్ఎంసి అధికారులు వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులందరూ కలిసి ఎవరికి ఇబ్బంది కలగకుండా కాలనీ ప్రాంగణంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కొంతమంది దిమ్మను కూల్చివేసిన కారణంగా ఈనెల 5వ తారీఖు రోజున ఉదయం 9:00 గంటలకు కాలనీవాసులందరూ అక్కడికి విగ్రహాన్ని తీసుకొని వచ్చి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నిన్న కొన్ని కారణాల వలన రాలేకపోయిన మాజీ మంత్రివర్యులు, స్థానిక మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఈరోజు విగ్రహం వద్దకు వచ్చి పూలమాలలు వేసి,టెంకాయలు కొట్టారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ వివిధ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కాలనీవాసులు, యువకులు అందరూ ఒక



తాటిపై ఉండి మహావీరుడైనటువంటి హిందూ సమాజాన్ని సమాజం కొరకు తన ప్రాణాలను పణంగా పెట్టి హిందూ మతం కోసం పోరాడిన ఏకైక వ్యక్తి చత్రపతి శివాజీ విగ్రహం కోసం మీరందరూ కృషి చేసినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఒకమహనీయుడైనటువంటి భారతదేశ హిందూ సామ్రాట్ శ్రీ చత్రపతి శివాజీ విగ్రహాన్ని జయంతి రోజు ఏర్పాటు చేసుకుందామని నిర్ణయించుకున్న జయంతి వేడుకలు ఒక ఫ్లెక్స్ ఫోటోతో జయంతి వేడుకలు నిర్వహించుకొని పోలీసు వారు జిహెచ్ఎంసి వారు చేసిన విజ్ఞప్తిని స్వాగతించి విగ్రహాన్ని పెట్టకుండా వారికి సహకరిస్తే చత్రపతి శివాజీ వర్ధంతి రోజు అర్ధరాత్రి ఇంతటి దిగజారుడు దిక్కుమాలిన పనులు చేస్తారా అని ధ్వజమెత్తారు. పోలీసు అధికారులకు మరియు జిహెచ్ఎంసి అధికారులకు ఎందుకు చత్రపతి శివాజీ విగ్రహాన్ని చూస్తే ఎందుకు వణుకు పుడుతుందని హెచ్చరించారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా హిందూ మత సమాజం ధైర్యం కోల్పోకుండా విగ్రహాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఏర్పాటు చేసుకుంటామని సంకల్పంతో ఏర్పాటు చేసుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు..ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలో అధ్యక్షులు, కార్యక్రమం నిర్వాకుడు లింగాచారి, నవీన్ షా, హరీష్ రెడ్డి, రోహిత్ పరంకుశం, సాయిరాం గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# సన్నబియ్యం పథకానికి ఏడాది... మిర్యాలగూడలో సంబరాలు

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వినూత్న వేడుకలు

### లబ్ధిదారులతో సహపంక్తి భోజనం చేసి వడ్డించిన ఎమ్మెల్యే

### రూ.2.55 కోట్ల చెక్కులు పంపిణీ




**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 6:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం వినూత్నంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. పథకం ద్వారా పేద ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను చాటిచెప్పేలా ఎమ్మెల్యే బీఎల్ఆర్ లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయన స్వయంగా వడ్డించి, అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల సరసన కూర్చుని భోజనం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజాప్రతినిధులు, ప్రజల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి అందరూ ఒకటేనన్న భావనను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, తహసీల్దార్ పి. శ్రీనివాస్, ఒన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్లు నాగభూషణరావు, జె. సోమనర్సయ్య, పి.ఎన్.డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో అధికారుల కృషిని, ప్రజల సహకారాన్ని నాయకులు కొనియాడారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్), కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన రూ. 2 కోట్ల 55 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సన్నబియ్యం పథకం ద్వారా సామాన్యులకు నాణ్యమైన ఆహారం అందుతోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మిర్యాలగూడను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట(క్రైం మిర్రర్): సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారిందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. శంషాబాద్ మండల పార్టీ సీనియర్ నాయకులు కె.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దాదాపుగా రూ.7 లక్షల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పిలిస్తే పలికే నాయకుడు నిరంతరం ప్రజల క్షేమమే ధ్యేయంగా పని చేసే శ్రామికుడు ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కవ్వగూడకు చెందిన బి.యాదమ్మకు రూ.12 వేలు, కుక్కల శివయ్యకు రూ.13 వేలు, డి.సుశీలకు రూ.60 వేలు, బొర్ర యాదమ్మకు రూ.56 వేలు, వడ్ల శ్రీనివాస్‌చారికి రూ.18 వేలు, కుక్కల నాగేష్‌కు రూ.6 వేలు, కాటి శమంతకు రూ.60 వేలు, పాలమాకులకు చెందిన హైమది బేగంకు రూ.11,500, కూడావత్ నేజికి రూ.22 వేలు, పెద్దషాపూర్‌కు చెందిన అనేగౌని రవీందర్‌కు రూ.60 వేలు, బి.చంద్రశేఖర్‌కు రూ.24 వేలు. అల్లకోల్ తాండకు చెందిన ఎం.దానోర్ బాబుకు రూ.13,500, కె.చన్యానాయక్‌కు రూ.60 వేలు, జూకల్‌కు చెందిన కమ్మరి కృష్ణకు రూ.60 వేలు, పెద్ద తుప్పరతాండకు చెందిన కేతావత్ హరికి రూ.56 వేలు, నర్ఖూడాకు చెందిన తొంట మమతకు రూ.36,500, నీరటి పార్వతమ్మకు రూ.20 వేలు, సుల్తాన్‌పల్లికి చెందిన నీరటి చంద్రకళకు రూ.57,000లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ....



నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది ఒక వరం లాంటిది దీనిని ప్రతి ఒక్కరు వినియోగం చేసుకోవాలని అన్నారు. అందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకులు నీరటి రాజుముదిరాజ్, పార్టీ కార్యదర్శి చిలకమర్రి మహేందర్‌ముదిరాజ్, నార్సింగి ఏఎంసీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్‌గౌడ్, సర్పంచ్‌లు ప్రభాకర్‌గౌడ్, బాలుముదిరాజ్, రాజ్‌కుమార్, సత్యానారాయణగౌడ్, మాజీ సర్పంచ్‌లు ఇస్త్రారి, రమేష్‌యాదవ్, సత్యానంద్, మల్లారెడ్డి, గణేష్‌నాయక్, రవినాయక్, రాముగౌడ్, మల్లికార్జున్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆలేరు మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజు మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీయాదగిరి లక్ష్మీ నరసింహస్వామి ప్రసాదాన్నీ అందించడం జరిగింది. తదుపరి జిల్లా అదనపు కలెక్టర్ వెంక రెడ్డిని కలిసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తమ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరనైనది.



## ఘనంగా సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం కండ్లకోయ లోని నిమ్మల కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టిపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని హరివర్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# రైతులకు ఇబ్బంది లేకుండా మద్దతు ధర చెల్లించాలి

### రైస్ మిల్లర్లకు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 6: జిల్లాలో రైతులు విక్రయించే ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రైస్ మిల్లు యజమానులకు ఆదేశించారు. సోమవారం మిర్యాలగూడ డివిజన్ వేములపల్లి మండలం సెట్టిపాలెం గ్రామంలోని మహాతేజ రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గన్నీ సంచుల నిల్వ గదులు, బియ్యం నిల్వలను పరిశీలించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే దిగుమతి చేసి కొనుగోలు చేయాలని మిల్లర్లకు సూచించారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కోరారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి కనీసం రెండు నుంచి మూడు రైస్ మిల్లులను అనుసంధానం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రబీ సీజన్ ముగిసే వరకు మిల్లర్లు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డీఎం రామ్‌పతి నాయక్, రైస్ మిల్లర్స్ బండారు కుశలయ్య, గౌరు శ్రీనివాస్ శ్రీరామ్, బి. వెంకటరమణ చౌదరీ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక కారణాల వల్ల ప్రధాన రన్‌వేపై నిలిచిపోయిన చార్టర్ విమానం

గండిపేట(క్రైం మిర్రర్): ఫ్లాప్స్ అవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా నడపబడుతున్న విటి--ఆర్ఈఎం రిజిస్ట్రేషన్ సంఖ్య కలిగిన ఒక చార్టర్ విమానం శంషాబాద్ నుంచి రాయ్‌పూర్‌కు 5వ తేదీ 3.30 గంటలకు బయలుదేరాల్సి ఉంది. సాంకేతిక కారణాల వల్ల ప్రదాన రన్‌వే(9ఆర్--27ఎల్)పై నిలిచిపోయింది. తదనంతరం ఆ చార్టర్ విమానాన్ని సిబ్బంది చేతితో నెట్టి టాక్సీవే వద్దకు చేర్చారు. సిబ్బంది కెప్టెన్ సి.పి.సింగ్, కెప్టెన్ జై పటేల్‌లు ఉండగా ప్రయాణికులు వల్లూరి జితేంద్ర(వైద్యులు), సుహాలి ఖాన్(పారామెడిక్)లు ఉన్నారు. ఇదే విమానం రాయ్‌పూర్ నుంచి 1.30 గంటల సమయంలో ఇక్కడికి ఏరుకుంది. ఇంలో బ్రిజ్ కౌశిక్ అనే రోగితో సహా మొత్తం ఐదుగురు ప్రయాణికులు వచ్చారు. ఆ సమయంలో బయలుదేరాల్సిన 3 విమానాలు టాక్సీవేపై వేచి ఉండిపోయాయి.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**చౌటుప్పల్, ఏప్రిల్ 06, క్రైమ్ మిర్రర్:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 57 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. సోమవారం ప్రజావాణికి అందిన దరఖాస్తులలో రెవిన్యూ శాఖ 35, జిల్లా గ్రామీణ అభివృద్ధి 8, ఉపాధి కల్పన 2, మున్సిపాలిటీ 2, పంచాయతీ 2, విద్య, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ ,దేవాదాయ, ఆర్.టి.సి , చేనేత, నేషనల్ హైవే, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# విద్యాలయాల్లో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ప్రతి విద్యార్థి ఆరోగ్య వివరాలతో హెల్త్ కార్డు రూపొందించాలి**

**విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించాలి**

**ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** విద్యా సంస్థలలో చదివే ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి హెల్త్ కార్డు రూపొందించే విధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలలో తిరుగుతూ మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్లను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం సోమవారం విద్యార్థు లకు అందించడానికి సిద్ధం చేస్తున్న అన్నం, కూరలను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టాలని, కావాలసిన ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందించాలని, మంజూరైన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ప్రతివారం తమ పరిధిలో ఉన్న కేజీబీవీ, గురుకులం, ప్రభుత్వ విద్యా సంస్థలను తనిఖీ చేసి అక్కడ ఉన్న వసతులు, భోజన నాణ్యత పర్యవేక్షించాలని అన్నారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలను ఆర్.బీ.ఎస్.కే. ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి డిజిటల్ హెల్త్ కార్డు అందించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గురుకులంలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించాలన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువుపై దృష్టి పెడతారని వివరించారు. వంట సిబ్బంది శుభ్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రభుత్వం అమలు చేసే మెనూ ప్రణాళిక పద్ధతులు ద్వారా భోజన నాణ్యతను మరింత మెరుగుపరచాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తూ పదవతరగతి పరీక్షలలో వందశాతం ఫలితాలు వచ్చే విధంగా చొరవ చూపాలని, ప్రత్యేక విద్యా క్లాసుల ద్వారా శిక్షణ ఇస్తూ పోటీ ప్రవేశ పరీక్షలకు కూడా విద్యార్థులను సన్నద్ధం చేసి వాటిలో మంచి ర్యాంకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలతో పాటు మరుగుదొడ్లు ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని, అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధులతో కేటాయించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని, తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, మున్సిపల్, రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి అంత్య పుష్కరాలపై సమీక్ష సమావేశం

**భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి : దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో సోమవారం కాళేశ్వరంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ధార్మిక సలహాదారు గోవింద హరిలతో కలిసి సరస్వతి ఘాట్, మ్యూజియం, మ్యూజియంలో ఏర్పాటు చేయనున్న విగ్రహాలు పరిశీ లించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో దేవాదాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పిఆర్ ఇంజినీరింగ్, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య, ఆర్టీసి అధికారులతో శాశ్వత, తాత్కాలిక పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారిగా చేపట్టిన శాశ్వత, తాత్కాలిక పనులు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ తాత్కాలిక మరుగుదొడ్లు, సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సరస్వతి పుష్కరాలలో వచ్చిన సమస్యలు పునరావృతం కాకుండా సమగ్రమైన ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. పారిశుధ్యం పకడ్బందీగా ఉండాలని ఎలాంటి సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార్మిక అడ్వైజర్ గోవిందహరి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, దేవాదాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పీఆర్, మిషన్ భగీరథ, ఆర్టీసీ, వైద్య, విద్యుత్తు, పర్యాటక తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి దారుణ హత్య



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 22 సంవత్సరాల యువకుడి హత్య కలకలం రేపింది. బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం షాహిన్ నగర్ లో నివాసం ఉండే మహమ్మద్ నసీర్ వయస్సు 22, రాత్రి 9 గంటల ప్రాంతంలో తన స్నేహితులు డిన్నర్ కి తీసుకెళ్లి పాత కక్షల నేపథ్యంలో ముందస్తు ప్రణాళిక ప్రకారం కత్తులతో దారుణంగా పొడిచి ఇటుకలతో మోది హత్య చేయడం జరిగిందని, సమాచారం అందుకున్న బంధువులు అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే నసీర్ మృతి చెందడం జరిగిందని మృతుడి బంధువులు హత్యకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు.

## కరాటే ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగం

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంకిరాల సంతోష్‌గౌడ్**





**గండిపేట(క్రైం మిర్రర్):** కరాటే ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంకిరాల సంతోష్‌గౌడ్ అన్నారు. నార్సింగిలో తైక్వాండో కరాటే బెల్ట్స్ డిస్ట్రిబ్యూట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలకు సెల్ఫ్ ప్రొడక్షన్ ఉండాలని గత సంవత్సరం నుంచి తైక్వాండో కరాటే కిస్మత్‌పూర్ 22 డివిజన్ బండ్లగూడ జీహెచ్ఎంసీలో కూడా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా యాక్టివ్‌గా ఉండడం అదే విధంగా ఆరోగ్యంగా ఉండడం చాలా పిల్లలకు అవసరం పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు కరాటేలో శిక్షణ పొందుతూ రాణించాలన్నారు. చదువుతో పాటు కరాటేకు సమయాన్ని కేటాయించాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తీసుకుంటుంది

**నియోజకవర్గంలోని పార్కులు, జిమ్ లు అధ్వానంగా తయారయ్యాయి**

**మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన పార్కులు, జిమ్ములు అద్వాన్యంగా తయారయ్యాయని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కూకట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ముందుకు వెళుతూ ఇబ్బందులు పాలు చేస్తుందని, ప్రధానంగా ప్రజలు దోమలు, మంచినీరు, అస్తవ్యస్త రోడ్లతో ఇబ్బందులు పాలవుతున్నారని, దోమల బెడద పెరిగిపోయి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యలకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు ఆ సమస్యను తెలియపరిచి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఏమైనా ఇబ్బంది ఉన్నాయెడల తనను సంప్రదించాలని తెలిపారు. గత పది ఏళ్ల కాలంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని, జరిగిన అభివృద్ధి పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పార్కులు ఓపెన్ జిమ్ము, అస్తవ్యస్తంగా తయారయ్యాయని, పార్కుల్లో కనీసం మౌలిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని ప్రజల్లో తిరుగుతూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తల త్యాగాలు దేశానికి ఆదర్శం

**బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ భూదేవి హిల్స్ కాలనీలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పార్టీ జెండాను ఆవిష్కరించి, సీనియర్ నాయకులు, కృషి చేసిన కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన కుమార్ యాదవ్, బీజేపీ పార్టీ బలానికి మూలస్తంభం కార్యకర్తలేనని పేర్కొన్నారు. "పార్టీ అధికారంలో ఉన్నా లేక పోయినా, ఎన్నో సంవత్సరాలుగా కార్యకర్తలు నిస్వార్థంగా కృషి చేస్తూ పార్టీ ఎదుగుదలకు తమ వంతు సేవలందిస్తున్నారు. వారి త్యాగాలు నిజంగా గొప్పవే," అని ఆయన అన్నారు. దేశం కోసం ధర్మం పట్ల బీజేపీ కార్యకర్తలు ఎప్పుడూ నిబద్ధతతో ఉంటారని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ముందుండి పోరాడి దేశాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన తెలిపారు. ఈ నిబద్ధతే ప్రజలను బీజేపీ వైపు ఆకర్షిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో కూడా బీజేపీ రోజు రోజుకి బలపడుతోందని, పార్టీ విస్తరణ వేగంగా కొనసాగుతోందని కుమార్ యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని, అందులో ఆల్విన్ కాలనీ డివిజన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, నరేందర్ రెడ్డి, రామరాజు, దుర్గ ప్రసాద్, మహేందర్, పున్నా రెడ్డి, ఎత్తరి రమేష్, తిరునగరి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రజనీష్, శేఖర్, నరసింహ, శైలేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.



## శాంతి భద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**భువనగిరిలో భరోసా సెంటర్ ప్రారంభం...**

**తెలంగాణ రాష్ట్ర డి.జి.పి శివధర్ రెడ్డి,అడిషనల్ డి.జి.పి మహేష్ భగవత్**



**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 06, క్రైమ్ మిర్రర్ :** ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి జిల్లా, భువనగిరి పట్టణంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ లతో కలిసి రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ,అడిషనల్ డీజీపీ మహేష్ ఎం. భగవత్ లు భరోసా సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం డి.జి.పి జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ..., పోలీస్ శాఖకు ప్రస్తుతం సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ వంటి సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో పోలీస్ అధికారులు ముందుండాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి జిల్లా పోలీస్ శాఖకు సంబంధించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గగన్‌పహాడ్‌లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని సోమవారం గగన్‌పహాడ్‌లో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ స్థాపన గురించి, ఆ పార్టీ ప్రారంభం నుంచి నేటి వరకు సాగుతున్న విజయ ప్రస్థానం గురించి వివరించారు. దేశభక్తి అభివృద్ధి, సుశాసనం లక్ష్యాలతో బీజేపీ ప్రజల్లోకి వెళ్లి సేవలందిస్తుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్‌యాదవ్, జోగు రవి, వెంకటరమణగుప్త, బొమ్మ రాజు నర్సింహ్మా, జి.శ్రావణ్, హరికిషన్, రాజశేఖర్‌రెడ్డి, అడికే మహేందర్, బల్ల




శ్రీనివాస్‌యాదవ్, వల్లూరి శ్రీనివాస్, గూడూరు అంజి, జె.ఎం.శ్రీనివాస్, రామారావు, కొండల, జే.విజయ్‌కుమార్, మహేష్, చంద్రశేఖర్, సామ రాహుల్‌రెడ్డి, పి.నందు, జె.వినయ్‌కుమార్, వి.నిఖిల్, ఎం.శివ, రాఘవేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, రాజ్‌కుమార్, రామకృష్ణ, గన్.పి, హర్ష, సాయికుమార్, చరణ్, ప్రేమ్‌కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## జగిత్యాలలో ఘనంగా 'వెటర్నేరియన్ డైరీ-2026' ఆవిష్కరణ...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** జిల్లా కేంద్రంలోని పశుసంవర్ధక అధికారి (ఐవాూనూ) కార్యాలయంలో వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'వెటర్నేరియన్ డైరీ - 2026' ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ బి. ప్రకాష్ గారు తన చేతుల మీదుగా ఈ నూతన డైరీని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పశువైద్యుల దైనందిన విధుల్లో, ప్రణాళికల రూపకల్పనలో ఈ డైరీ ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు, ఉన్నతాధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పాల్గొన్న వారిలో: మామిడి రమేష్ (కార్యదర్శి, TGO, జగిత్యాల)జి. గణేష్ (కోశాధికారి, TGO, జగిత్యాల)నాగేందర్ రెడ్డి (చైర్మన్, TGEJAC, జగిత్యాల) డా. బొనగిరి నరేష్ (అసిస్టెంట్ డైరెక్టర్) డా. బద్దం రాజేందర్ (ఉపాధ్యక్షులు, రాష్ట్ర వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్) డా. కొమ్మెర మనీషా (అధ్యక్షురాలు, వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్, జగిత్యాల) వీరితో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పలువురు పశువైద్యాధికారులు (వెటర్నరీ డాక్టర్లు) ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గొల్లపల్లిలో ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)** గొల్లపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల శాఖ అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ మాట్లాడుతూ.. బీజేపీ కేవలం ప్రచారాలు, ఏసీ గదుల్లో పుట్టిన పార్టీ కాదని, లక్షలాది మంది కార్యకర్తల త్యాగాలు, బలిదానాల పునాదుల మీద ఎదిగిన పార్టీ అని స్పష్టం చేశారు. పల్లెల్లో పేదవాడితో భుజం కలిపి నడిచిన పార్టీ అన్నారు. డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాళ్, వాజ్ పేయి, అద్వానీల ఆశయాలు, స్ఫూర్తితో.. ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షాల నాయకత్వంలో ముందుకు సాగుతోందని అన్నారు. బీజేపీ ఏ ఒక్క కుటుంబానికో, వర్గానికో పరిమితమైనది కాదని, కేవలం దేశం, ధర్మం కోసం పనిచేస్తున్న పార్టీ అని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కట్ట మహేష్, మండల ఉపాధ్యక్షులు కట్ట క్రాంతి, ప్రధాన కార్యదర్శి దుస ప్రశాంత్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైరం రాజన్న, దళిత మోర్చా అధ్యక్షుడు గుంటుకుల జగదీష్, పట్టణ అధ్యక్షుడు సంఘం కళ్యాణ్ లతో పాటు ఇతర నాయకులు నారాయణ, రాంరెడ్డి, రవి, తిరుపతి, అనిల్ రెడ్డి, కార్తీక్, రాకేష్, రాజకుమార్, జలపతి మరియు తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కిస్మత్‌పూర్ 122 డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్ 154లో ప్రెసిడెంట్ ఉదయ్‌గౌడ్, నాగరాజురెడ్డి ఆధ్వర్యంలో పోచమ్మ టెంపుల్ సమీపంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, సుస్థిర పరిపాలన కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశభక్తి అభివృద్ధి, పారదర్శక పరిపాలన అనే సిద్ధాంతాలతో భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా కోట్లాధి ప్రజల మద్దతును సంపాదించుకుందని పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పార్టీ నాయకత్వం ముందుకు సాగుతుందని ఆ దిశగా ప్రతి కార్యకర్త కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ మరింత బలపడేలా కృషి చేయాలని సంకల్పించారు. దేశ సేవే లక్ష్యంగా పని చేస్తున్న భారతీయ జనతా పార్టీ మరింత బలంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ పార్టీ స్థాపన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రశాంత్‌నాయక్, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్‌ముదిరాజ్, బండ్లగూడ ప్రధాన కార్యదర్శి పవన్‌సాయి, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్‌రావు, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, స్వామి, ప్రవీణ్‌గౌడ్, సాయిరెడ్డి, వెంకటేష్, నర్సింగ్‌రావు, పవన్‌బాబు, శంకరయ్య, అశోక్, శేఖర్, వెంకటేష్, గణేష్, సాయిరెడ్డి, వివేక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో బీజేపీ చేపడుతున్న సంక్షేమాలు బేష్

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజభూపాల్‌గౌడ్‌లు**

గండిపేట(క్రైం మిర్రర్): దేశాభివృద్ధిలో ప్రధాని నరేంద్రమోడీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు సంవృద్ధిగా అభివృద్ధి బాటలో కొనసాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజభూపాల్‌గౌడ్‌లు అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థాపన దివాస్‌లో కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద, బాబుల్‌రెడ్డినగర్, మైలార్‌దేవ్‌పల్లిలలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని బీజేపీ జెండాలను ఎగరవేశారు. అనంతరం మాట్లాడుతూ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాధులపై నిర్మితమై దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ ఆచరిస్తూ అటల్, ఆద్వానా తదితర అగ్రనేతల మార్గదర్శనంలో



అమిత్ షా, జేపి నడ్డా నాయకత్వంలో ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిందన్నారు. నరేంద్రమోడీ నేతత్వంలో ప్రపంచంలో భారతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైన భారతీయ జనతా పార్టీ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేష్‌యాదవ్, విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు జోగి రవి, రావుల భాస్కర్, బొమ్మరాజు నర్సింహ్మా, డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు వినయ్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు అడికె జనార్ధన్, పార్టీ సీనియర్ నాయకులు అడికె మహేందర్, సంతోష్‌గౌడ్, బల్ల శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, వల్లూరి శ్రీనివాస్, అధ్యక్షులు గూడూరి పాండుయాదవ్, రావుల భాస్కర్, మాజీ డివిజన్ అధ్యక్షులు తలారి చిన్న, బబ్లూ, శ్రీకాంత్‌రెడ్డి, రాజ్‌కుమార్, ఉడుత లక్ష్మి, జయంతి, భారతి, అంజమ్మ, శ్రావణ్‌కుమార్, ఎన్ను శంకర్‌రెడ్డి, మజార్ భాయ్, ఎండి షకీల్, రాజేష్, అంజి, శ్రీకాంత్‌రెడ్డి, రామారావు, చంద్రశేఖర్, పుస్తకాల నందు, జోగు శ్రీనివాస్, గంజి అంజయ్య, బొల్లా రామకృష్ణ, నర్సింహ్మాగుప్తా, రమేష్, బసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబుల్‌రెడ్డినగర్‌లో బీజేపీ ఆవిష్కరణ దినోత్సవం

**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాటేదాన్ డివిజన్ బాబుల్‌రెడ్డినగర్ 355వ బూత్‌లో బీజేపీ రంగారెడ్డి జిల్లా ఐటీ ఇంచార్జీ చేడం వెంకటరమణగుప్తా ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేష్‌యాదవ్, ఆఫీస్ సెక్రటరీ సబాదా విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు జోగి రవి, రావుల భాస్కర్, బొమ్మ రాజు నర్సింహ్మా, డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు వినయ్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అడికే మహేందర్, సంతోష్‌గౌడ్, అడికే జనార్ధన్, బల్ల శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, వల్లూరి శ్రీనివాస్, గూడూరి అంజి, శ్రీకాంత్‌రెడ్డి, రామారావు, చంద్రశేఖర్, పుస్తకాల నందు, జోగు శ్రీనివాస్, గంజి అంజయ్య, బొల్లా రామకృష్ణ, నర్సింహ్మాగుప్తా, రమేష్, బుసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ డివిజన్‌లో ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ డివిజన్‌లోని భరతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం కార్యకర్తలతో కలిసి స్వీట్లు మిఠాయిలు తినిపించుకోని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్‌కుమార్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు సి.హెచ్.ఇందిరా, మహిళా మోర్చా అధ్యక్షురాలు అప్పల అనిత, మాజీ కౌన్సిలర్ వందననాగేష్, శ్వేతారవికాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలుకూరి బీరప్ప, మాజీ కోఆప్షన్ సభ్యులు జొన్నాడ సిద్ధప్ప, ప్రధాన కర్యాదర్శి జి.వినోద్, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బి.శివకుమార్, ఈ.నర్సింగ్‌రావు, పక్కనాటి సత్యనారాయణ, ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు వై.యాదయ్య, డి.రాజేష్, కాశీనాద్, ఎన్.గణేష్, సతీష్‌కుమార్, బాల భారతి మధువోర్స్, రమణ, భీమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ డివిజన్ పరిధిలో ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అత్తాపూర్ డివిజన్‌లోని అన్ని బూతులలో జెండాలు ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొమురయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడం సుధాకర్, కార్యాలయ సెక్రటరీ విజయ్‌కుమార్, రాచూరి రాజశేఖర్, శశికాంత్‌శర్మ, లంక కిట్టు, కిరణ్, వెంకట్‌రెడ్డి, నరేష్, స్వప్న, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, గాయత్రి, హరి, బాలకృష్ణ, విజయ్‌స్వామి, ప్రవీణ్, కమలేకర్ రాజు, మల్లేష్‌చారి, అమర్నాథ్‌రెడ్డి, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ 'గ్యాస్ నాని' విజయోత్సవ ర్యాలీ

**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 6 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన బీఆర్ఎస్ అభ్యర్థి గండమాల కృపానందం (గ్యాస్ నాని) సోమవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వార్డు ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఎన్నికల్లో అడ్డంకులు వచ్చినా ప్రజల మద్దతుతో గెలిచానని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు కృతజ్ఞతలు తెలియజేసి, వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటానన్నారు.



క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 మంగళవారం 7-4-2026

# నెలాఖరులోగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించాలి

**పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదేశం**

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 6:** మిర్యాలగూడ పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందజేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం వారు డబుల్ బెడ్‌రూమ్ గృహ నిర్మాణాలను ప్రత్యక్షంగా పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. ఇళ్ల నిర్మాణంతో పాటు మిగిలి ఉన్న అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, ప్లంబింగ్ పనులు, టాయిలెట్లు, కిచెన్ ఏర్పాట్లు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని ఇళ్లు పూర్తిగా సిద్ధం చేసి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో ఎటువంటి రాజీ ఉండబోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్ పి. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద కాపర్తి చెరువులో డెవిల్ ఫిష్

**సుమారు 5 టన్నుల డెవిల్ ఫిష్ ను బయటకు తీసిన మత్స్యకారులు**

**జీవనోఉపాధి కోల్పోయిన 89 కుటుంబాలు**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలోని చెరువులో సుమారు ఐదు టన్నుల డెవిల్ ఫిష్ ను మత్స్య కారులు ను చాపల వేటలో భాగంగా బయటకు తీయడం జరిగింది కాలువ ద్వారా డెవిల్ ఫిష్ చెరువులోకి చేరి చెరువులో ఉన్న చేపల్ని తినేయగా తద్వారా మా జీవనోఉపాధి కొనసాగించడం కష్టంగా ఉందని సుమారు 89 కుటుంబాలు ఈ చెరువుపై చాపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారని మధ్య కారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు ఈ చాపల చెరువులో గల రెవిన్ ఫిష్ లన్నిటిని కూడా చేయించి మత్స్య కార్మికుల్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కార్మికుల మత్స్య కార్మికులు నూతి సతీష్, నూటి కృష్ణయ్య, మొర రామరాజు, చిలుముల లింగస్వామి, యాదయ్య, నుతి గణేష్ శంకర్ మల్లయ్య తెలిపారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ బిజెపి.**



**జగిత్యాల జిల్లా బ్యూరోక్రైమ్ మిర్రర్):** జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు. జగిత్యాల: బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మాట్లాడుతూ ఎందరో కార్యకర్తల,నాయకుల బలిదాన పునాదులపై అంత్యోదయ,ఏకాత్మ మానవత వాదం మూల సిద్ధాంతంగా క్రమశిక్షణ, అకుంఠితదీక్ష,అంకిత భావానికి ప్రతిరూపమై దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరాయంగా నిమగ్నమై ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక పార్టీగా బిజెపి అవతరించిందని అన్నారు. 1980 ఏప్రిల్ 6న పురుడుపోసుకున్న భారతీయ జనతా పార్టీ అంచలంచెలుగా ఎదిగిందని రెండు పార్లమెంట్ స్థానాలతో ప్రస్థానం ప్రారంభించిన పార్టీ ప్రస్తుతం మూడోసారి ముచ్చటగా అధికారంలోకి వచ్చి ప్రపంచానికే విశ్వ గురువుగా మారిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఆర్థికంగా 11వ స్థానంలో ఉన్న మన దేశం మోడీ గారి పరిపాలన దక్షత వల్లనే ఇప్పుడు నాలుగవ స్థానంలో ఉందన్నారు. మోడీ గారి దౌత్య నీతి వల్లనే ప్రస్తుతం యుద్ధ సమయంలో కూడా భారతదేశానికి ఎగుమతులకు దిగుమతులకు ఎలాంటి ఆటంకం కలగడం లేదని అన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్తలైన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ,డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా అటల్జీ అద్వానీజి, మురళీ మనోహర్ జోషి లాంటి నాయకుల ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని డాక్టర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగ బద్ధంగా మోడీ గారు పాలన కొనసాగిస్తూ భారతదేశ ప్రజలను సుభిక్షంగా సురక్షితంగా కాపాడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి గుంటుకుల సదశివ్ ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్ కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి జుమ్మర్తి దివాకర్ ఇట్యాల రాము ఆముద రాజు ఇట్నేని రమేష్ పిండేరు భానుప్రియ గడ్డల లక్ష్మి కాయితీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ ఎంఏ పాషా కు అంతర్జాతీయ అవార్డు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఏ పదవ వార్షిక కన్వెన్షన్ సమావేశం శంషాబాద్ లోని అతిథి కన్వెన్షన్ హాల్లో జిల్లా గవర్నర్ లయన్ గడ్డం మహేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ మగేష్, లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ లయన్ జి బాబురావు, గెట్ ఏరియా లీడర్ ఆర్ సునీల్ కుమార్, ఫస్ట్ వైస్ గవర్నర్ సురేష్ జిజ్ఞాని, సెకండ్ వైస్ గవర్నర్ డాక్టర్ కే శశికాంత్, కన్వెన్షన్ చైర్ పర్సన్ జూలూరి రఘు హాజరయ్యారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ మగేష్ గారి చేతుల మీదుగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు పిఆర్ఓ ఎం ఏ పాషా కు అంతర్జాతీయ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గత 18 ఏళ్లుగా లయన్స్ క్లబ్ సేవలను ప్రజలలో తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేస్తున్నందుకు క్లబ్ పిఆర్ఓ పాషాకు ఈ అవార్డు దక్కింది. జిల్లా స్థాయిలోనే అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ అవార్డుకు సహకరించిన లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ జి మహేందర్ కుమార్ రెడ్డి, మాజీ గవర్నర్ జి చెన్న కిషన్ రెడ్డి, మాజీ మల్టిపుల్ చైర్మన్ సందడి నరేందర్ రెడ్డి, మాజీ గవర్నర్ పి డి జి జూలూరు రమేష్ బాబు, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ సంపత్ జనార్దన్ రెడ్డి, రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి దామోదర్ రెడ్డి, జోన్ చైర్మన్ జూలూరు లింగయ్య, లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ బిక్షపతి, క్లబ్ అధ్యక్షులు కే గోవర్ధన్ రెడ్డి, క్లబ్ జిల్లా చైర్మన్ లు క్లబ్ సభ్యులు పాషకు అభినందనలు తెలిపారు.



# మోహన్ నగర్ లో ఘనంగా నిర్వహించిన బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్**

**బిజెపి జెండాను ఆవిష్కరించిన డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్**

**ఎల్బీనగర్ ఏప్రిల్ 6, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ చౌరస్తాలో 47వ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి ప్రధాన కార్యదర్శి గట్టు మహేష్ కుమార్ పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ బిజెపి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరయ్యారు. నాయకోటి పవన్ కుమార్, డివిజన్ అధ్యక్షులు రాజేష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, సిద్ధాంతాలు మరియు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యాలపై ప్రసంగిస్తూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల కాలుష్యంపై కలెక్టర్ సీరియస్

**ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు -- ఆకస్మిక తనిఖీలు**

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్,ఏప్రిల్ 6: ఇటుక బట్టీల వల్ల ఉత్పన్నమయ్యే దుమ్ము, ధూళి కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ఇటుక బట్టీల కార్యకలాపాలు ప్రజల ఆరోగ్యం, భద్రతకు విఘాతం కలిగించేలా ఉంటే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. మిర్యాలగూడ పట్టణ పరిధిలో ఇటుక బట్టీల వల్ల దుమ్ము, ధూళి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సోమవారం సాయంత్రం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి పట్టణంలోని ఇటుక బట్టీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇటుక బట్టీ యజమానులను కలెక్టర్ ప్రశ్నిస్తూ, అవసరమైన లైసెన్సులు ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా కార్యకలాపాలు కొనసాగిస్తే సహించబోమని హెచ్చరించారు. కాలుష్య నియంత్రణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, తహసిల్దార్ పి. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# చైర్ పర్సన్ గా సంధ్యారాణి వైస్ చైర్ పర్సన్ గా సరిత బాధ్యతల స్వీకరణ


**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 6 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా గొడిసెల సంధ్యారాణి,వైస్ చైర్ పర్సన్ గా మిట్టపల్లి సరిత మున్సిపల్ కార్యాలయంలో సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పదవీ బాధ్యతలు చేపట్టే ముందుగా చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ స్థానిక రామాలయానికి చేరుకొని అక్కడ ఉన్న అభయాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం రామాలయం చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు ఘనంగా నివాళులర్పించారు. రామాలయం చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా సూపర్ బజార్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు



వేశారు. అనంతరం రాజీవ్ చౌక్ మీదుగా సాగిన ర్యాలీ విఠల్ నగర్ చౌరస్తాలోని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దారి పొడుగునా బాణసంచా పేలుళ్లు, కార్యకర్తల జైజధ్వానాల మధ్య ర్యాలీ మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంది. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య గుడిసెల సంధ్యారాణి మిట్టపల్లి సరిత రిజిస్టర్ల పై సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రజలకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్,సిపిఐ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మిర్యాలగూడలో పార్టీ జెండా ఆవిష్కరణ**



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 6 :** దేశ సేవనే ధ్యేయంగా, భారత జాతి గౌరవాన్ని కాపాడే సంకల్పంతో ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావు పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన బీజేపీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్‌ను విశ్వగురువుగా నిలబెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. దేశంలోని 21 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ప్రజా మద్దతుతో పాలన సాగిస్తున్నాయని తెలిపారు. గత యూపీఏ, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం సాధించిందన్నారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారం సాధించి ప్రజలకు నిజమైన అంత్యోదయ ఫలాలను అందిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సజ్జల నాగిరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి కన్మంతరెడ్డి అశోక్, తల్లం అశోక్, తుమ్మలపల్లి హనుమంత్ రెడ్డి, చిలుకూరి శ్యామ్, ఎడ్ల రమేష్, లక్ష్మారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు భాషిపాక శంకర్, కొంగరి నాగరాజు, కంచుకోమ్ముల వేణు, శృతి, చిలుకూరి వెంకటేశ్వర్లు, మట్టారెడ్డి, అశోక్, దుండిగాల కృష్ణ, బంటు సోమయ్య, రవికుమార్, జ్యోతి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనార్టీ నాయకులు ఆరిఫ్ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో సోమవారం వెల్జాల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.